ప్రజాశక్తి

మంగళవారం 16 ఏప్రిల్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌డి హనీఫ్

రాష్ట్రానికి ద్రోహం చేసిన

బిజెపి కూటమిని ఓడించండి

- నిరంకుశ వైసిపిని కూడా సాగనంపాలి..
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌డి హనీఫ్

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉంటూ ఆంధ్ర రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపి కూటమిని ఓడించాలని, రాష్ట్రంలో నిరంకుశ పాలన చేస్తున్న వైసీపీని కూడా సాగనంపాలని, ఇండియా వేదికని గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌డి. హనీఫ్ ప్రజలకు పిలుపునిచ్చారు. గిద్దలూరు పట్టణంలో సిపిఎం కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మూడు నల్ల చట్టాల ద్వారా వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసిందన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ఇచ్చిన హామీలను అమలు పరచకుండా ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా కట్టబెడుతోందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ అమలు జరపకుండా తీరని అన్యాయం చేసిందని, రాష్ట్రానికి ఇస్తామన్న ప్రత్యేక హోదా ఇవ్వలేదని, పోలవరానికి నిధులు ఇవ్వలేదని చెప్పారు. గ్యాస్, పెట్రోలు, డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ▶ 2లో

నామినేషన్లకు సన్నాహాలు..!

- భారీ ర్యాలీలు.. సమీకరణలపైనే అభ్యర్థుల దృష్టి
- 18న నోటిఫికేషన్ జారీ చేయనున్న కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎన్నికల సమరం రానే వస్తోంది. మరో రెండు రోజుల్లో నామినేషన్ల ప్రక్రియ మొదలు కానుంది. ఈ నెల 18న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసేందుకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేష్‌కుమార్ సిద్ధంగా ఉన్నారు. నామినేషన్ల స్వీకరణకు నియోజకవర్గ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లూ చేశారు. రిటర్నింగు అధికారులు ఈ ఏర్పాట్లలో ఉన్నారు. మరో వైపు పోలీసులు ఎన్నికల విధుల్లో సిద్ధంగా ఉన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే వైసిపి, టిడిపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు ముహూర్తాలను పెట్టుకున్నారు.

నామినేషన్ రోజున భారీ ర్యాలీలు నిర్వహించనున్నారు. ఇప్పటి నుంచే సన్నాహాలు చేసుకుంటున్నారు. గ్రామాల నుంచి భారీగా పార్టీ శ్రేణులను తరలించేందుకు సమాయత్తమవుతున్నారు. ఆరంభమే ఆదిరేలా చూసుకుంటున్నారు. నోటిఫికేషన్ విడుదల చేసిన మరుక్షణం నుంచే నామినేషన్లను స్వీకరిస్తారు. షెడ్యూల్‌ను గత నెలలో ప్రకటించడంతో చాలా రోజులున్నాయని అభ్యర్థులు మొదట్లో భావించారు. వారం రోజుల నుంచి వ్యూహాలకు పదును పెట్టారు. ప్రచారాల్లోకి దిగారు. ముమ్మర ప్రచారం సాగుతోంది. ఎంపీ అభ్యర్థులు మాగుంట, చెవిరెడ్డి సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. అందరూ గెలుపు వ్యూహాల్లో ఉన్నారు. హోరాహోరీ ప్రచారాలు సాగుతున్నాయి. అన్ని రకాలుగా నేతలు బలాన్ని పెంచుకునేందుకు ప్రయత్నాల్లో ఉన్నారు. అన్నిటికన్నా నామి నేషన్ల ప్రక్రియే కీలకం. ఇందుకోసం అన్ని రకాలుగా వాటిపై దృష్టి సారించారు. ఈ పాటికే కొందరు తేదీలు ఖరారు చేసుకున్నారు. నియోజకవర్గాల్లో ప్రచారం కూడా చేస్తున్నారు. తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీని వాసులరెడ్డి ఈ నెల 18న నామినేషన్ వేస్తారు. తుదిగా 25న మరో సెట్ వేయ నున్నారు. ఒంగోలులో మాజీ మంత్రి, వైసిపి ఒంగోలు అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి 22న, టిడిపి ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్ధన్ 24న నామినేషన్ వేయనున్నారు. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ 19న నామినేషన్ వేసేందుకు సన్నాహాల్లో ఉన్నారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు 22న నామినేషన్‌కు ఏర్పాట్లలో ఉన్నారు. దర్శి వైసిపి అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి 18న నామినేషన్ వేయనున్నారు. ఇందుకోసం ఆయన ర్యాలీకి సన్నాహాల్లో ఉన్నారు. కొండపిలో మంత్రి, వైసిపి అభ్యర్థి ఆదిమూలపు సురేష్ 22న, ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి వీరాంజ నేయస్వామి 19న నామినేషన్లు వేయనున్నారు. మార్కాపురం వైసిపి అభ్యర్థి అన్నా రాంబాబు ఈ నెల 20న మార్కాపురంలో నామినేషన్ వేసేందుకు సన్నాహాల్లో ఉన్నారు. వైసిపి గిద్దలూరు అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డి ఈ నెల 19న నామినేషన్ వేయనున్నారు. టిడిపి కనిగిరి అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఈ నెల 22న నామినేషన్ వేయనున్నారు. నామినేషన్ల రోజున భారీ ర్యాలీలకు ప్లాన్ చేస్తున్నారు. గ్రామాల నుంచి భారీగా పార్టీ శ్రేణులు, అభిమానులను సమీకరించేందుకు ముమ్మర ఏర్పాట్లలో ఉన్నారు. నోటిఫికేషన్ జారీ రోజు నుంచే నామినేషన్ల కోలాహలం మొదలుకానుంది.

సముద్రంలో వేటకు బ్రేక్..

- ఒడ్డుకు చేరిన బోట్లు
- 61 రోజులు వలలకు శెలవు

ప్రజాశక్తి-శింగరాయకొండ

సముద్రంపై చేపల వేట ఆగిపోయింది. మత్స్యకారులు బోట్లు వలలను ఒడ్డుకు చేర్చుకున్నారు. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ తేదీ వరకు 61 రోజులు పాటు సముద్రంలో వేట నిషేధిస్తారు. ఆ వేట నిషేధం సోమవారం నుంచి మొదలైంది. సముద్ర తీరంలోని ఆ ప్రాంతంలో ఉన్న మత్స్యకారులు అందరూ బోట్లు బయటకు తెచ్చిపెట్టారు. జిల్లాలో శింగరాయకొండ, టంగుటూరు, ఒంగోలు, కొత్తపట్నం, నాగులుప్పలపాడు మండలాల్లో తీరప్రాంతాలున్నాయి. ఐదు మండలాల్లో సుమారు 32 వేల మంది మత్స్యకారులు జీవనం సాగిస్తున్నారు. 14 గ్రామ పంచాయతీలలో 30 మత్స్యకార గ్రామాలు ఈ ప్రాంతంలో ఉన్నాయి. ఐదు మండలాల్లో ఉన్న ఈ సముద్ర తీరం 52 కిలోమీటర్ల వరకు పొడవు ఉంటుంది. ఈ ఐదు మండలాల్లో అధికారికంగా 1200 బోట్ల ద్వారా మత్స్యకారులు సముద్రంలో వేట సాగిస్తుంటారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో బియ్యంతో పాటు నాలుగు వేల రూపాయలు నగదు కూడా అందించే వాళ్లు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బియ్యాన్ని పక్కన పెట్టేసి పది వేల రూపాయలకు సాయాన్ని పెంచారు. అయితే ఈ పది వేల రూపాయల నగదుకు చాలా

కొత్తపట్నంలో బోటును ట్రాక్టర్ ద్వారా ఒడ్డుకు చేరుస్తున్న మత్స్యకారులు

నిబంధనలు మత్స్యకారుల నెత్తిన పెట్టారు. వేట నిషేధం రోజు నుంచి జూన్ 14 వరకు మత్స్యకారులందరూ సముద్ర వేటను ఆపివేసి ఏదో ఒక రకం పనులకు వెళ్లాల్సి ఉంటుంది. ఈ 61 రోజుల పాటు సముద్రంలో చేపలు, రొయ్యలు గుడ్లు పెట్టే సంతానోత్పత్తి కాలంగా పరిగణిస్తారు. అయితే ఈ కాలంలో సముద్రంపై ఆధారపడి ఉన్న తమను పూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన అవసరం ఉందని మత్స్యకారులు చెబుతున్నారు. సోమవారం నుంచి వేట నిషేధం అమలు కావడంతో మత్స్యకారులు బోట్లు, వలలను ట్రాక్టర్ ద్వారా ఒడ్డుకు చేర్చారు. అటు మత్స్యశాఖ అధికారులు, ఇటు మెరైన్ పోలీసులు సముద్రంలో ఎవరూ చేపల వేటకు వెళ్లకుండా పర్యవేక్షణ చేస్తున్నారు.

శింగరాయకొండలో ఒడ్డుకు చేర్చిన బోట్లు

బీసీ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య

టిడిపి అధికారంలోకి వస్తే..

బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం

జయహెూ బీసీ సదస్సులో నాయకులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో బీసీలపై దాడులు విపరీతంగా జరిగాయని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేసి అండగా ఉంటుందని టిడిపి కొండపి ఎమ్మెల్యే అభ్యర్థి డోలా వీరాంజనేయస్వామి అన్నారు. కొండపి నియోజకవర్గ జయహో బీసీ సదస్సు శింగరాయకొండ మండలం, పాకల సముద్ర తీరంలో సోమవారం రాత్రి నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు అండగా తెలుగుదేశం పార్టీ నిలుస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ కొండపి నియోజకవర్గం తెలుగుదేశం హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబునాయుడు బీసీలకు అండగా ఉన్నారని, ప్రతిపక్ష నాయకుడిగా ఉండి కూడా జగన్మోహన్‌రెడ్డి దాడులు జరిపితే వారికి అండగా నడిచారన్నారు. బీసీలకు పనిముట్లు ఇచ్చి వారిని ప్రోత్సహించింది చంద్రబాబేనని వివరించారు. టిడిపి రాష్ట్ర నాయకులు బీద రవిచంద్ర మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీసీలు ఒక తాటి మీదకు వచ్చి తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని సూచించారు. ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకుంటే బీసీలు అభివద్ధి చెందినట్లేనని వివరించారు. శాసనమండలి సభ్యులు రామారావు మాట్లాడుతూ తెలుగుదేశం ▶ 2లో

బిజెపి కూటమిని ఓడించండి..

(మొదటిపేజీ తరువాయి)

సామాన్య ప్రజల నడ్డి విరిచిందన్నారు. వెనుకబాటు జిల్లాగా ప్రకాశం జిల్లాను ప్రకటిస్తామని ప్రకటించలేదని, ఇలా అన్ని విధాలుగా రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్న బిజెపితో కూటమి గట్టిన జనసేన, టిడిపిలను, పార్లమెంటులో బిజెపికి వత్తాసు పలుకుతున్న నిరంకుశ వైసీపీని ప్రజలు తప్పక ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి.ఆవులయ్య, డి.థామస్, పి.అంజమ్మ, బి.నరసింహా, బి.శ్రీను, రామకష్ణ, సింగరయ్య, చంద్రపాల్, రాజశేఖర్, అన్వర్, దానం పాల్గొన్నారు.

టిడిపి అధికారంలోకి వస్తే.. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం

(మొదటిపేజీ తరువాయి)

పార్టీలోనే బీసీలకు గుర్తింపు ఉంటుందని వివరించారు. పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి బీసీలందరూ అండగా ఉండాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో బెల్లం సత్యనారాయణ, పి.సాగర్‌రెడ్డి, రాచగండ్ల వెంకట్రావు, సైకం చంద్రశేఖర్, వల్లెపు రాఘవులు, సన్నిబోయిన శ్రీనివాసులు నాయుడు, బత్తుల నారాయణస్వామి, మించాల బ్రహ్మయ్య, వేల్పుల సింగయ్య, చీమకుర్తి కృష్ణ పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న యువకులు

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-చీమకుర్తి

అంబేద్కర్, పూలే జయంతి వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక జవహర్ హాస్పిటల్‌లో మెగా రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులు చురుకుగా పాల్గొని రక్తదానాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెవివి జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ బి జవహర్ పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వారిని ప్రసంశించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జి దేవరాజు మాట్లాడుతూ భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ద్వారా చీమకుర్తిలో రక్తం అవసరం అయిన ప్రతి ఒక్కరికీ ఏ సమయంలోనైనా రక్తదానం చెయ్యడానికి, చేయించడానికి తమవంతు ప్రయత్నం ఎప్పుడు చేస్తాము అని తెలిపారు. ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు పూసపాటి వెంకట్రావు, రైతు సంఘం మండల కార్యదర్శి కె చిన్నపురెడ్డి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి డి వాసుబాబు మరియు బ్లడ్ బ్యాంకు స్టాఫ్ విజయ్, ఏసుబాబు, క్లబ్ సభ్యులు, రక్తదాతలు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా సోమవారం ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్, సిఎంఆర్ షాపింగ్‌మాల్‌లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఒంగోలు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం జగన్‌తోనే రాష్ట్రంలో సంక్షేమం

ప్రచారంలో తాటిపర్తి చంద్రశేఖర్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ఆయన మండలంలోని గంగుపల్లి, గుర్రపుశాల, చెన్నరాయునిపల్లి, చిన్న కొలుకుల, పెద్ద కొలుకుల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంధర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల ద్వారా రూ.2.68 లక్షల కోట్లు అందించారన్నారు. సంక్షేమానికి పెద్దపీట వేసిన జగన్మోహన్‌రెడ్డికి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, వైసీపీ మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సర్పంచ్‌లు వాడాల పద్మ, రామావత్ అరుణాబాయి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, నర్రెడ్డి వెంకటరెడ్డి, రాములు నాయక్, హరిబాబు నాయక్, మురళీధర్‌రెడ్డి, ఒంగోలు సుబ్బారెడ్డి, జబివుల్లా తదితరులు పాల్గొన్నారు.

రేషన్ సరుకులు అందేదెప్పుడో.?

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రేషన్ సరుకులు పంపిణీకి నోచుకోలేదు. దీంతో రేషన్ లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. సిఎస్ పురంలోని 3వ రేషన్ షాప్ నుంచి అక్రమంగా తరలిస్తున్న 77 బస్తాల రేషన్ బియ్యాన్ని ఈ నెల 4వ తేదీన పోలీసులు పట్టుకున్న విషయం విదితమే. దీంతో అధికారులు రేషన్ షాప్‌లను తనిఖీ చేసి 2, 3 షాప్‌లను సీజ్ చేసి స్థానిక విఆర్‌ఓలకు షాప్‌ల నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. ఈ రెండు షాప్‌ల పరిధిలో 800 మంది రేషన్ కార్డులు కలిగి వున్నారు. అయితే విఆర్‌ఓలు ఇప్పటి వరకూ రేషన్ సరుకులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోలేదు. 17వ తేదీతో సరుకులు పంపిణీ టైం అయిపోతుంది. దీంతో తమకు సరుకులు అందవేమోనని రేషన్ లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి రేషన్ సరుకులు పంపిణీ చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ఉపాధి పనులు కల్పించాలి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

తమ పంచాయతీలోని కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని కే అగ్రహారం సర్పంచ్ చీర్లదిన్నె రాధ, లక్ష్మీనారాయణ, ఏపిఓ వాక్యావతిని కోరారు. సర్పంచ్ రాదా లక్ష్మీనారాయణ సోమవారం ఏపిఓను కలిశారు. పనులు లేక కే అగ్రహారంలోని కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయంపై అనేక పర్యాయాలు చెప్పానని, అయినా పనులు కల్పించలేదని అన్నారు.

కోటపాటిని సత్కరిస్తున్న నేతలు

నమ్మకంతో పదవి ఇచ్చారు: కోటపాటి

ప్రజాశక్తి-పామూరు

నాపై నమ్మకంతో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గుర్తించి టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా పదవి ఇవ్వటం అభినందనీయమని నూతన కార్యదర్శి కోటపాటి జనార్ధన్ అన్నారు. సోమవారం బొట్ల గుండూరులోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2014 నుంచి తాను టిడిపిలో తాను పని చేస్తున్నట్లు తెలిపారు. తన ప్రజాసేవ చేయడం గుర్తించి ఈ పదవి ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఉగ్ర గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.

వేలం నోటీసు

మహారాజశ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

EP No. 7/2023
IN
OS No. 15/2022

పేరం వెంకట నరసారెడ్డి ....DHR
వర్సెస్
తానికొండ నవీన్ వురఫ్ నవీన్ చౌదరి ...JDR

ఈ క్రింది షెడ్యూలు దాఖలా JDR తాలుకు ఆస్తిని DHR డిక్రీ బాకీ రాబట్టు కొను నిమిత్తం **తే.10-05-2024 ది.ఉ॥10-30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట వేలం జరుపబడును. కనుక ఆసక్తి గల వారు వేలంలో పాల్గొని కోర్టు వారి షరతులు ప్రకారం పాట పాడుకొనవలెను.

షెడ్యూలు: ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, దర్శి సబ్ డిస్ట్రిక్ట్, దర్శి మండలం, రాజంపల్లి గ్రామం, సర్వే నెంబరు 250/1డి తదుపరి సబ్ డివిజన్ నెం.250/1డి2, ప్లాటు నెం.72, విస్తీర్ణం య. 0-05.050 సెంట్లు లేదా 244.444 చ॥గ॥ ఖాళీ స్థలం ఇందులో నిర్మించిన ఆర్‌సిసి డూప్లెక్స్ బిల్డింగు యిందుకు **హద్దులు:** తూ॥ ప్లాటు నెం. 65 (44 అ), ద॥ ప్లాటు నెం.71 (50 అ), ప॥ 20 అడుగుల సిమెంటు రోడ్డు (44 అ), ఉ॥ 33 అడుగుల సిమెంటు రోడ్డు (50 అ).

D.H.R విలువ : రూ.15,00,000/-
అమీనా విలువ : రూ.75,00,000/-
మార్కెట్ విలువ : రూ.22,55,212/-
వేలం తేది : 10-05-2024

వి. శ్రీనివాసశాస్త్రి,
అడ్వకేట్స్, దర్శి.
సెల్ :94401 09385
ఒంగోలు.
తేది: 15-04-2024

బార్ అసోసియేషన్‌కు అండగా ఉంటా..

కరణం వెంకటేష్

వెంకటేష్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అడ్వకేట్లు

ప్రజాశక్తి-చీరాల

బార్ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వారికి అండగా ఉంటానని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. సోమవారం స్థానిక కోర్టు భవనంలో చీరాల బార్ అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు చీరాల కోర్టు భవనంలో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి కరణం వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు పూల బొకేలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట మాజీ ఎంపీ చిమటా సాంబు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ బాబు, కే ఉదయ భాస్కర్, బి హేమంత్ కుమార్, బి జైయన్ బాబు, ఎంవి చలపతిరావు, పి మల్లికార్జునబాబు, జయ సాయిబాబా, బి హరిబాబు, ఎం సురేష్ చౌదరి, ఆర్ వెంకటేశ్వరరెడ్డి, కే వాసు బాబు, సిహెచ్ సురేష్, బి జైసన్ బాబు, ఎం అశోక్ కుమార్, ఏ మణి నాగ సైనా, ఎస్‌డి కరుణకుమారి, ఈశ్వర్ రెడ్డి, సతీష్ రెడ్డి, ఎం మధుబాబు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఒంగోలు

OS No : 9/2024

Between
పమిడి కోటేశ్వరరావు .... వాది
వర్సెస్
పమిడి రమాదేవి అండ్ అదర్స్ .... ప్రతివాదులు

To
D2) పమిడి దత్త సాయి, తండ్రి లేటు రామారావు.
D3) పమిడి వేణుగోపాల్,తండ్రీ లేటు రామారావు.
నివాసం భూమిడి వారి స్ట్రీట్ టంగుటూరు(Vi&Md)
D4) స్వర్ణ చెంచురామమ్మ,భర్త ప్రకాష్ రావు.
D5) స్వర్ణ ప్రకాష్ రావు తండ్రి రోశయ్య,
నివాసం D.No 2-96, శివాలయం వీధి
టంగుటూరు (Vi & Md)
D6) కాకుమాను మహిధర్,తండ్రి బాబురావు
నివాసం : డోర్ నెంబర్ : 2-577, జమ్ములపాలెం గ్రామం, టంగుటూరు మండలం

పై నెంబర్ దావాలో మీకు నోటిసు నిమిత్తము వాయిదా తేది 23-04-2024 కి ఉన్నది కావున ఆ రోజున ఉదయం 10:30 కి మీరు స్వయంగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని హాజరై మీ సంజాయిషీ తెలుపుకొనవలసినది లెని యెడల దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు
అడుసుమల్లి రామయ్య
వాది తరపు అడ్వకేట్, ఒంగోలు
సెల్ : 9440390288

మహారాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు

OS No : 13/2023

Between
కూచిపూడి మాణిక్యం ...వాది
వర్సెస్
ముక్తినూతలపాటి సుబ్బరామయ్య ..ప్రతివాది

To
ముక్తినూతలపాటి సుబ్బరామయ్య
S/o అచ్చయ్య R/o ముక్తినూతలపాడు గ్రామం
ఒంగోలు మండలం

మీకు పై నెంబరు దావాలో పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఎన్ని మార్లు కోర్టు ద్వారా నోటీసు పంపిననూ మీరు ముట్టనందున పై కోర్టు వారి తదుపరి ఉత్తర్వుల మేరకు ఈ పేపర్ ద్వారా మీకు నోటీసు పంపడమైనది మీ హాజరు నిమిత్తం దావాను తేది 19-04-2024 కు వాయిదా వేసి ఉన్నారు కనుక సదరు వాయిదా నాడు ఉదయం 10:30కి మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరుపడి మీ వాదనలు తెలుపుకొనవలెను అట్లు హాజరుకానియెడల దావా మీ పరోక్షమున తీర్మానం చేయబడును

వాయిదా తేది : 19.04.2024

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
కె.శివన్నారాయణ
వారి తరపు న్యాయవాది
ఒంగోలు

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

E.A.No.297/2023
E.P.No.26/2023
O.S.No.188/2015

షేక్.హాజీ మలాన్
మరియు వగైరాలు - పిటిషనర్స్ / డి.హెచ్.ఆర్స్
వర్సెస్
గాలంకి చెన్నమ్మ
మరియు వగైరాలు - రెస్పాండెంట్స్/ జె.డి.ఆర్స్
టు,
1. **గాలంకి చెన్నమ్మ,** W/o **పోలయ్య,**
2. **గాలంకి బ్రహ్మనాయుడు,** S/o **పోలయ్య,**
3. **గాలంకి చెన్నయ్య,** S/o **పోలయ్య,**
4. **గాలంకి బాలరాజు,** S/o **పోలయ్య,**
5. **గాలంకి వేణుగోపాల్,** S/o **పోలయ్య,**
6. **గాలంకి బాల అంకమ్మ,** D/o **పోలయ్య,**
7. **గాలంకి భూలక్ష్మి,** D/o **పోలయ్య,**
8. **గాలంకి నాగరాజు,** S/o **పోలయ్య,**

అందరు ఇనమెర్ల గ్రామం, పామూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్ సెక్షన్ 151 ఆఫ్ సి.పి.సి. క్రింద మీపై వేసిన పిటిషన్ మీ నోటీసు నిమిత్తం **తే19-04-2024** దికి వాయిదా వేసివున్నది. కాన సదరు తేదీన మీరు **ఉ॥ 10.30 గం॥లకు** మీరు స్వయముగా కానీ ప్లీడరు గారి ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై పై విషయమై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల పై పిటీషన్ మీ పరోక్షంగా తీర్మానించుదురు.

ఇట్లు
కె.రాజశేఖర రెడ్డి
పిటిషన్ తరపు అడ్వకేట్, కందుకూరు.

నోటీసు ఆర్డర్ 21, రూల్ 34 ఆఫ్ సి.పి.సి.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

E.P.No.26/2023
O.S.No.188/2015

షేక్.హాజీ మలాన్
మరియు వగైరాలు - డి.హెచ్.ఆర్స్
వర్సెస్
గాలంకి చెన్నమ్మ
మరియు వగైరాలు - జె.డి.ఆర్స్
టు,
1. **గాలంకి చెన్నమ్మ,** W/o **పోలయ్య,**
2. **గాలంకి బ్రహ్మనాయుడు,** S/o **పోలయ్య,**
3. **గాలంకి చెన్నయ్య,** S/o **పోలయ్య,**
4. **గాలంకి బాలరాజు,** S/o **పోలయ్య,**
5. **గాలంకి వేణుగోపాల్,** S/o **పోలయ్య,**
6. **గాలంకి బాల అంకమ్మ,** D/o **పోలయ్య,**
7. **గాలంకి భూలక్ష్మి,** D/o **పోలయ్య,**
8. **గాలంకి నాగరాజు,** S/o **పోలయ్య,**

అందరు ఇనమెర్ల గ్రామం, పామూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.పి.లో డి.హెచ్.ఆర్స్ మీపై డిక్రీ పొంది ఆదరిమిలా డిక్రీ షరత్తుల ప్రకారం రిజిష్టర్ డాక్యుమెంటు, ఇ.పి. షెడ్యూలు ఆస్థికి సంభందించి వ్రాయుటకు మీకు గల అభ్యంతరాలు మరియు వగైరా పరిహారాల నిమిత్తం వేసిన పై నెంబరు ఇ.పి.లో మీ నోటీసు నిమిత్తం **తే19-04-2024** **ది**కి వాయిదా వేసివున్నది. కాన సదరు తేదీన మీరు **ఉ॥ 10.30 గం॥లకు** మీరు స్వయముగా కానీ ప్లీడరు గారి ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై పై విషయమై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల పై ఇ.పి. మీ పరోక్షంగా తీర్మానించుదురు.

ఇట్లు
కె.రాజశేఖర రెడ్డి
డి.హెచ్.ఆర్స్. తరపు అడ్వకేట్, కందుకూరు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పర్చూరు

మృతిచెందిన విజయ భాస్కర్

పర్చూరు వ్యవసాయ మార్కెట్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దివారి పాలెం గ్రామానికి చెందిన రావి విజయ్ భాస్కర్(47) మతి చెందారు. ఆయన ఓ మహిళతో కలిసి ద్విచక్రవాహనంపై పర్చూరు నుంచి పెద్దివారిపాలెం వెళుతుండగా ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో ఇద్దరినీ చికిత్స నిమిత్తం గుంటూరుకు తరలించగా చికిత్స పొందుతూ విజయ్ భాస్కర్ మృతి చెందారు. తీవ్ర గాయాలతో ఉన్న మహిళకు చికిత్స అందిస్తున్నారు. విజయ్ భాస్కర్‌కు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. విజయ్ భాస్కర్ మరణ వార్త విని గ్రామమంతా శోకసంద్రంలో మునిగిపోయింది.

టిడిపిలో చేరిన 50 కుటుంబాలు

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండల కేంద్రమైన వెలిగండ్లలో పలు కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలోకి చేరాయి. సోమవారం వెలిగండ్ల ఉప సర్పంచ్ ప్రసన్న శ్రీనివాస్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు కనిగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో చేరారు. కెటిఎల్ నాయుడు, విద్యా కమిటీ చైర్మన్ ఆకుల రవికుమార్, కారంపూడి నాగేశ్వరరావు, మన్నేపల్లి అరుణమ్మ, శ్రీరామ సుబ్బమ్మ, బొప్పరాజు ఎల్లయ్య, కుమ్మరికుంట మోహన్‌తో పాటు 50 కుటుంబాల వారిని పార్టీ కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైస్ సర్పంచి ప్రసన్న శ్రీనివాస్ మాట్లాడుతూ ఉగ్ర నరసింహారెడ్డి ఎమ్మెల్యే అయితే ప్రతి కార్యకర్తకు న్యాయం జరగడమే కాకుండా వెలిగండ్ల మండలంలో పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పూర్తి చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వెలిగండ్ల మండలంలో వరుసగా వైసిపి నుంచి టిడిపిలోకి వలసలు వస్తున్నారని, వైసిపి కబంధ హస్తాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. వేసే ప్రతి ఓటు రాష్ట్రాన్ని రక్షించడమే అన్నారు. తెలుగుదేశంలో చేరిన ప్రతి కార్యకర్తకు తగిన న్యాయం చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు శ్యామల కాశిరెడ్డి, వెలిగండ్ల ఎంపిటిసి చిలకల వెంకటేశ్వర్‌రెడ్డి, రైతు నాయకుడు కేలమ్ ఇంద్ర భూపాల్ రెడ్డి, కర్నాటి భాస్కర్ రెడ్డి, మొటాటి వెంకట సుబ్బారెడ్డి, మీనిగా కాశయ్య, అక్కి శ్రీనివాసరెడ్డి, సానా జైపాల్ రెడ్డి, కేసరి రమణారెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి, బొబ్బ రమణారెడ్డి, కేలం చంద్రశేఖర్‌రెడ్డి, కర్నాటి వెంకటేశ్వర్లు, కొండా మంగమ్మ, మండల మహిళా అధ్యక్షురాలు ఓసూరి పద్మ, బొప్పరాజు లక్ష్మీనారాయణ, పోకల పుల్లారెడ్డి పాల్గొన్నారు.

టిడిపిలో చేరినవారితో డాక్టర్ ఉగ్ర

వైసిపి, బిజెపి కూటమిని ఓడించాలి: సిపిఎం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని, దానికి మద్దతిస్తున్న రాష్ట్రంలోని తెలుగుదేశం, జనసేనలను, బిజెపితో అంటకాగుతున్న వైసిపిని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ మాబు పిలుపునిచ్చారు. సిపిఎం సభ్యులు, సానుభూతిపరుల జనరల్ బాడీ సమావేశం స్థానిక సుందరయ్య భవనంలో నెరుసుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ కార్మిక, రైతాంగ హక్కులను హరిస్తోందన్నారు. ఎన్డీఏ కూటమి లోని బిజెపి, తెలుగుదేశం, జనసేన పార్టీలను, బిజెపికి తొత్తుగా ఉన్న వైసిపిని ఓడించాలని, ఇండియా బ్లాక్‌లో ఉన్న కాంగ్రెస్‌కు ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నాయకులు బంకా సుబ్బారావు, కె పెద్దబ్బాయి, మస్తాన్, అబ్బూరి వెంకటేశ్వర్లు, ఏవి సుబ్బారావు, ఎం సుబ్రహ్మణ్యం, డి చినబాబు, కె హనుమంతరావు, యు రాజు, నరసింహం, భగత్‌సింగ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాబు

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోకి నగదు, మద్యం, ప్రలోభపరిచే ఉచిత వస్తువుల అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా సోమవారం ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత సునిల్ గిద్దలూరు మండలం దిగువమెట్ట చెక్ పోస్ట్ వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. తనిఖీలు చేసిన వాహనాల రిజిస్టర్‌ను చెక్ చేసి చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తనిఖీ చేయవలసిన విధివిధానాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 18 చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ బాలసుందరం, ట్రైనీ డిఎస్పీ షేక్ షహబాజ్, గిద్దలూరు సిఐలు డి ప్రసాద్, సోమయ్య, సిబ్బంది ఉన్నారు.

పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని మట్టిగుంట ఎస్సి కాలనీకి చెందిన జెట్టి రాజేష్‌కు చెందిన పూరిల్లు దగ్ధమైన సంఘటన సోమవారం జరిగింది. జెట్టి రాజేష్, ఝాన్సీ దంపతులు కూలి పనులు చేసుకొని జీవనం సాగించేవారు. రోజులాగే పనికి వెళ్లారు. అనంతరం వారి పూరిల్లులో ఒక్కసారిగా మంటలు రావడంతో గ్రామస్తులు ఫైరింజన్‌కు ఫోన్ చేశారు. ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు అదుపు చేసినప్పటికి ప్రయోజనం లేకుండా పోయింది దాంతో ఇంటిలో ఉన్న కూలీడబ్బులు బంగారం భట్టలు పూర్తిగా దగ్ధమై కట్టుభట్టలతో మిగలడంతో భోరున విలపిస్తున్నారు వారికి 5వతరగతి 3వతరగతి చదువుచున్న చిన్నారులు ఉన్నారు వారికి చెందిన పుస్తకాలు భట్టలు కూడా దగ్ధమైనాయి ఆసమయంలో ఇంటిలో ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ అయి ఉంటుందని భావిస్తున్నారు సమాచారం తెలుసుకున్న తహశీల్దార్ ఎ శ్రీనివాసరావు సంఘటనాస్థలానికి చేరుకొని ప్రమాదవివరాలు సేకరించి ప్రభుత్వపరంగా సహాయం అందచేస్తామని తెలిపారు.

గిద్దలూరును అభివృద్ధి చేయడమే అశోక్‌రెడ్డి లక్ష్యం

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే అశోక్‌రెడ్డి లక్ష్యమని ఆయన సతీమణి ముత్తుముల పుష్పలీల అన్నారు. సోమవారం ఉదయం పట్టణంలోని 5వ వార్డులో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించిన టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. నాడు తెలుగుదేశం హయాంలో అశోక్‌రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు. పట్టణంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గుండ్లమోటు నుంచి పైపులైన్ ద్వారా ఇంటింటికీ తాగునీటి సౌకర్యం కల్పించినట్లు గుర్తు చేశారు. గిద్దలూరు నియోజకవర్గ ప్రజలంతా తమకు మద్దతుగా నిలిచి మే 13న జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముత్తుముల అశోక్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ నాయకులు, జనసేన, బీజేపీ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో పుష్పలీల

ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వై రమేష్‌పై పలువురు ప్రజాప్రతినిధులు మండల సర్వసభ్య సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి సమస్యపై నిర్వహించిన సమీక్షలో మండలంలో ఏ గ్రామంలో కూడా నీటి సమస్య లేదు అనే విధంగా ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వై రమేష్ తెలపడంపై ఎంపిపి ఎం వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, బోయమడుగుల ఎంపిటిసి బైరెడ్డి తిరుపతిరెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక గ్రామాలలో జలజీవన్ మిషన్ పథకం పనులు అసంపూర్తిగా నిలిచిపోవడం, చేతి పంపులు మరమ్మతులకు నోచుకోలేదు, అనేక గ్రామాలలో నీటి సమస్య నెలకొంది అయినా నీటి సమస్య లేదంటూ చెప్పడం ఏమిటంటూ వారు మండిపడ్డారు. ఎంపిడివో జి కృష్ణయ్య, విద్యుత్ శాఖ అధికారుల తీరు పైన వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సక్రమంగా లేదని, దీనిపై దృష్టి సారించి అంగన్వాడి కేంద్రాలు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కృపదేవవరంను, ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు ఆదేశించారు.

మండల సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సంతనూతలపాడులో అంగన్‌వాడీ ఆయాగా పనిచేస్తున్న నూతలపాటి అనురాధ(42) మరణించినందున ఆమె వారసురాలు నూతలపాటి నాగపూజితకు యూనియన్ నాయకులు రూ.32,722/- చెక్కును సోమవారం అందించారు. మద్దిపాడు ప్రాజెక్టులో సంతనూతలపాడులో గత 15 సంవత్సరాలుగా అంగన్‌వాడీ ఆయాగా పని చేస్తోంది. ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఆమె డ్యూటీలో ఉండి అనారోగ్యంతో చనిపోయింది. ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యకర్తలు, ఆయాల సంక్షేమం కోసం త్రిఫ్ సొసైటీ ఏర్పాటు చేసింది. ప్రతి నెల 200/- నుంచి 2500/- వరకు పొదుపు చేసుకోవచ్చు. ఈ పొదుపు చేసిన అమౌంట్‌లో ప్రతి నెల 50 రూపాయలు సంక్షేమ నిధికి కేటాయిస్తారు. మిగిలిన అమౌంట్ పొదుపులోకి వెళుతుంది. ఆ పొదుపు అమౌంటుకి ప్రతి నెల 8% వడ్డీ ఇస్తారు. సంక్షేమ నిధిలో ఉన్న 50 రూపాయలను ఆ సంవత్సరంలో ఎవరైనా ఆ ప్రాజెక్టులో చనిపోతే రూ.30 వేలు మరణ బెనిఫిట్ ఇస్తున్నట్లు సంఘం జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ తెలిపారు. రిటైర్ అయిన వారికి కూడా రూ.30 వేలు ఇస్తున్నట్లు తెలిపారు. నూతలపాటి నాగపూజితకు రూ.32,722 సంతనూతలపాడు సిఐటియు కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు సమక్షంలో సంఘం జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, ప్రాజెక్టు కార్యదర్శి ఎం ధనలక్ష్మి, సిఐటియు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు చేతుల మీదుగా నూతలపాటి నాగ పూజిత, ఆమె తండ్రి నూతలపాటి శ్రీనులకు చెక్కు అందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

చెక్కును అందిస్తున్న అంగన్వాడీ నాయకులు

ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కురిచేడు

ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందిన ఘటన సోమవారం జరిగింది. కురిచేడు మండలం, మర్రపాలెం గ్రామం వద్ద గల రైల్వే ట్రాక్‌పై పాత రైలు పట్టాలను లారీలో లోడ్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు లారీ నుంచి రైలు పట్టా జారి పడి డ్రైవర్ ఎండి అనీష్(49)కు తగలడంతో పట్టాకు లారీకి మధ్య నలిగిపోయాడు. డ్రైవర్‌కి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108కి సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రున్ని దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా వైద్యులు పరీక్షించి అతను మరణించినట్లు ధృవీకరించారు. మృతుడు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన డ్రైవర్‌గా గుర్తించారు.

కొమరోలు హైవేపై తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి-కొమరోలు

ప్రకాశం జిల్లా కొమరోలు పట్టణ సమీపంలోని అమరావతి కడప రాష్ట్ర రహదారిపై సోమవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వెళుతున్న బొలెరో వాహనం నుంచి వాహన టైరు అకస్మాత్తుగా ఊడిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. కడప నుంచి చిలకలూరిపేటకు టమాటా లోడుతో వెళ్తున్న బొలెరో వాహనం కొమరోలు వద్దకు రాగానే ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు తెలిపారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-దర్శి

అగ్ని ప్రమాదాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని దర్శి అగ్నిమాపక కేంద్రం అధికారి సిహెచ్ జాలయ్య అన్నారు. సోమవారం స్థానిక ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్‌లో అగ్నిమాపక కేంద్రం వారోత్సవాలు సందర్భంగా ప్రయాణికులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇండ్లలో గ్యాస్ ముట్టిచ్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన అర్ధవీడు ఎంపిపి

ప్రజాశక్తి-కంభం రూరల్

ఇటీవల వైసిపిని వీడి టిడిపిలో చేరిన అర్ధవీడు ఎంపిపి మేడూరి వెంకటరావు సోమవారం ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గిద్దలూరు నియోజకవర్గ పర్యటన సందర్భంగా ఆయన సమక్షంలో, గిద్దలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జున రెడ్డి నాయకత్వంలో తిరిగి వైసిపిలో చేరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇద్దరు వాలంటీర్లపై వేటు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకం మండలం గొల్లపల్లిలో యర్రగొండపాలెం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో నిబంధనలకు విరుద్ధంగా గొల్లపల్లి గ్రామ వాలంటీర్ బిచ్చపోగు శ్యాంసన్, మచ్చ వెంకటనారాయణ పాల్గొన్నారని ఫిర్యాదు రావడంతో విచారించారు. వీరిని విధుల నుంచి తొలగిస్తూ ఎంపిడివో సాంబశివరావు ఉత్తర్వులు జారీ చేశారు.

17మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-సిఎస్ పురం

సిఎస్ పురం మండలంలో 17 మంది వాలంటీర్లు రాజీనామా చేసి తమ రాజీనామా పత్రాలను ఎంపిడివో కృష్ణయ్యకు సోమవారం అందజేశారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి గెలుపునకు కృషి చేసేందుకు రాజీనామా చేస్తున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. వైసిపి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థుల గెలుపు కోసం పని చేస్తామని వారు తెలిపారు.

ఉపాధి పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-సిఎస్ పురం: మండలంలో ఉపాధి పనులు వేగవంతం చేయాలని ఏపిడి రాజారావు తెలిపారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నిటినిల్వ చేసే ఫారంఫండ్స్ ట్రెంచలు వంటి పనులు చేపట్టాలని కోరారు.

పల్లె నిద్రలో వైసిపి అభ్యర్థి యడం బాలాజీ

బాలాజీ పల్లె నిద్ర

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని పూనూరులో ఆదివారం రాత్రి వైసిపి అభ్యర్థి యడం బాలాజీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటి ఇంటికి తిరిగి ఓటర్లను కలసి సమస్యలు తెలుసుకున్నారు. తనకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారం అనంతరం ప్రజల మధ్య ఉండి పల్లె నిద్ర కార్యమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్, యువకులు శ్రీను, వెంకట్, సుబ్బారావు పాల్గొన్నారు.

వైసిపిని వీడి టిడిపిలో చేరిన వారిని స్వాగతిస్తున్ననూకసాని

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - ముండ్లమూరు

దర్శి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ముండ్లమూరు వైసిపి కన్వీనర్ బిజ్జం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పసుపుగల్లు నుండి 100మంది, ఉల్లగళ్లు నుండి 15కుటుంబాలు, కెల్లంపల్లి నుండి 15కుటుంబాలు, భీమవరం నుండి 15కుటుంబాలు వైసిపిని వీడి టిడిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, డాక్టర్ లలిత్ సాగర్, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయులు మాగుంట రాఘవరెడ్డి సమక్షంలో టిడిపి కండువా కప్పుకున్నారు. టిడిపి ముండ్లమూరు అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, మాజీ ఎంపీపీ వెంకట్రావు, మాజీ సర్పంచి వెంకట్రావు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో నరేంద్ర వర్మ

చంద్రబాబుతోనే అభివృద్ధి

ప్రజాశక్తి - బాపట్ల

చంద్రబాబుతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని టిడిపి ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. మండలంలో నందిరాజుతోట, కొండు బొట్లవారిపాలెం, పిన్నిబోయినవారి పాలెం, తోటవారిపాలెం, వల్లువారిపాలెం గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గౌతు లచ్చన్న పేరుతో కళ్యాణ మండపం నిర్మిస్తామని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడబోతోందని అన్నారు. ప్రజల ఆశీస్సులతో బాపట్లలో టిడిపి గెలుస్తుందని అన్నారు. జనసేన నాయకులు నామన వెంట శినారాయణ, టిడిపి నాయకులు జయప్రకాష్ నారాయణ పాల్గొన్నారు.

రేపటి నుంచి దుకాణాలు బంద్

ప్రజాశక్తి - కొండపి

ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈ నెల 18నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో 16నుంచి 30వరకు పట్టణంలోని మెయిన్ రోడ్డులో వ్యాపార దుకాణాలు మూపివేస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి కుమార్ తెలిపారు. నామినేషన్ సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా తహశీల్దారు కార్యాలయానికి 200మీటర్లు దూరం వరకు ఉన్న దుకాణలను ఉదయం 5నుంచి సాయంత్రం 7గంటల వరకు మూసి వేయాలని అన్నారు. వ్యాపారులు సహకరించాలని కోరారు.

వైసిపి పాలనలో ఇంటివద్దకే సంక్షేమం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వైసిపి అభ్యర్థి వరికూటి అశోక్ బాబును రానున్న ఎన్నికల్లో ఎంఎల్‌ఎగా గెలిపించాలని బాపట్ల పార్లమెంటు వైసీపీ ఎన్నికల ప్రచార పరిశీలకులు మోదుగుల వేణుగోపాలరెడ్డి కోరారు. మాజీ జెడ్పిటిసి, వైసిపి నాయకులు బండారు కుమారి శ్రీనివాసరావు నివాసంలో సమావేశం సోమవారం నిర్వహించారు. తొలుత మోదుగులకు అశోక్ బాబు, అమృతపాణి స్వాగతం పలి కారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కౌతరపు పిచ్చయ్య శాస్త్రి, పద్మావతి, వైసిపి మండల కన్వీనర్ మొర్ల శ్రీనివాస రావు, పట్టణ కన్వీనర్ కుందేటి రమేష్, మాజీ కన్వీనర్ పడమట శ్రీనివాసరావు, సూరేపల్లి పిఎసిఎస్ చైర్మన్ గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు (చిన్నబుజ్జి), పెద్ద బుజ్జి, అశోక్ బాబు సతీమణి వరికుట్టి లక్ష్మి, నాయకులు సిరాజుద్దీన్, సలీం, రెహమాన్, బాలు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : మండలంలోని పెదపులివరులో వైసీపీ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు, బాపట్ల అర్బన్ డెవల

వైసిపి నాయకులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి

ప్మెంట్ కమిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు ఇంటింటి ప్రచారం సోమవారం నిర్వహించారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. తనతోపాటు బాపట్ల ఎంపిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. ఎంపీపీ డివి లలిత కుమారి, సర్పంచ్ నేల ఉషారాణి రమేష్, కో ఆప్షన్ సభ్యులు సలీం, సూరేపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు చిరు బుజ్జి, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ పాల్గొన్నారు.

గొట్టిపాటి సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

మండలంలోని సూరేపల్లికి చెందిన గుర్రాలవనం ఆంజనేయులు, గుర్రాల అనిల్, మరో 10 కుటుంబాలు వైసిపిని వీడి ఎంఎల్‌ఎ గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో టిడిపిలో సోమవారం చేరారు. అంబడిపూడి గ్రామానికి చెందిన మద్దుమాల రాజమోహన్, మద్దుమల కోటేశ్వరరావు, వాసుబాబు, కుసుమ కుమారి (సర్పంచ్), మక్కెన పుల్లారావు, బండారు వెంకటేశ్వర్లు, కొరివి రాజీవ్ గాంధీ, నరేష్, గుదె వసంతరావు, కోవూరి కోటేశ్వరరావు, వీరబ్రహ్మం, నేలటూరి జయరావు, మద్దుమాల వేణుబాబు, ఎర్రిబోయిన ప్రసాదు, బొమ్మినేని

పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

శ్రీనివాసరావు టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రజలిచ్చిన అధికారం వారికే శాపమైంది

ప్రజాశక్తి - అద్దంకి

గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన అధికారం ప్రజలకే శాపమైందని ఎంఎల్‌ఎ గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పట్టణంలోని 13వ వార్డులో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. వార్డులో సమస్యలను తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో బాపట్ల ఎంపీగా టీ కృష్ణ ప్రసాద్, ఎంఎల్‌ఎగా తనను గెలిపించాలని కోరారు. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, సక్రమంగా పారిశుద్ధ్య పనులు చేయడం లేదని, నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అధికారంలోకి రాగానే యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరిస్తానని

ఎన్నికల ప్రచారంలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

అన్నారు. టిడ్కో గృహాలను పేదలకు అందిస్తామని అన్నారు. తాగునీటి పథకానికి గతంలో రూ.82కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు.

పలువురికి మంత్రి సురేష్ పరామర్శ

ప్రజాశక్తి - శింగరాయకొండ

మండలంలోని ఊళ్లపాలెం ఎంపీటీసీ పురిని శ్రీనివాసరెడ్డి మాతమూర్తి పురిని సులోచనమ్మ సోమవారం మృతి చెందిన విషయం తెలుసుకున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఊళ్లపాలెంలోని ఆమె నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎంపీటీసీ పురిని శ్రీనివాసులురెడ్డిని పరామర్శించారు. ఆయన వెంట వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ, వైసిపి మండల అధ్యక్షులు సామంతుల రవికుమార్‌రెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ రాపూరి ప్రభావతి, ఉపసర్పంచ్ కాళహస్తి వెంకారెడ్డి, పాకనాటి రమణారెడ్డి ఉన్నారు.

కొండపి : మండలంలోని గుర్రపడియా గ్రామానికి చెందిన మేడిద రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.

నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్

మంత్రి, కొండపి వైసిపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంభ సభ్యులతో మాట్లాడారు. కార్యక్రమంలో గుర్రపడియా సర్పంచ్ ఆళ్ల సుజాత శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

'అన్నా' కోసం కోడలు ప్రచారం

ప్రజాశక్తి - పొదిలి

వైసిపి మార్కాపురం అభ్యర్థి అన్నా రాంబాబును గెలిపించాలని కోరుతూ ఆయన కోడలు అనూష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పోతవరంలో సోమవారం ఇంటింటి ప్రచారం చేశారు. ఆమె వెంట వైసిపి నాయకలు గొలమారి చెన్నారెడ్డి, మాజీ ఎంపిపి, జెడ్పి టిసి కోవెలకుంట్ల నరసింహా రావు, సాయి రాజేశ్వరరావు, మాజీ సర్పంచి పులగొర్ల శ్రీనివాసులు, దోర్నాల వరలక్ష్మమ్మ, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో అన్నా రాంబాబు కోడలు అనూష్

ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరిన పూసపాడు గ్రామస్తులు

ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మండలంలోని పూసపాడుకు చెందిన వైసిపి నాయకులు ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు సమక్షంలో టిడిపిలో చేరారు. అభివృద్ధి ధ్యేయంగా రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ టిడిపి గెలుపుకు కృషి చేయాలని కోరారు. గ్రామం అభివృద్ధి జరగాలంటే టిడిపితోనే సాధ్యమని అన్నారు. టిడిపిలో చేరిన వారిలో గుమ్మడి శ్రీనివాసరావు, కరణం రమేష్ కంకట మాధవరావు లక్ష్మీ నారాయణ, శ్రీనివాసరావు, కె రాఘవరావు, శివరాజు చెన్నకేశవరావు, కె భాస్కరరావు, కె నాగేశ్వరరావు, నవీన్ కుమార్, గంటబాబు, బోడావుల రఘురాం, నీలకంఠం నాగశ్రీను, మాకినేని నాగేశ్వరరావు ఉన్నారు.

ప్రజలకు అభివాదం చేస్తున్న కందుల నారాయణరెడ్డి

కందుల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

గత ఐదేళ్ల నుండి వైసిపి నాయకులు ప్రజలకు ఓరగబెట్టిందేమీ లేదని, పైగా అన్ని రేట్లు పెంచి ప్రజలను పీడించుకుని తింటున్నారని టిడిపి కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి ఆరోపించారు. మండలంలోని జమ్మనపల్లి, కె కొత్తపల్లి, బిరుదులనరవ, చింతగుంట, ఎల్‌బిఎస్ నగర్, బడే ఖాన్ పేట, అయ్యవారిపల్లి గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మార్కాపురం జిల్లా విషయంలో నిలువున దగా చేశారని అన్నారు. ఇదిగో అదిగో అంటూ వెలుగొండ ప్రాజెక్టు విషయంలో రైతులను నట్టేట ముంచారని అన్నారు. వైసీపీ నాయకులు కల్లబొల్లి మాటలు చెబుతారని అన్నారు. ప్యాకేజీ స్టార్లకు గ్రామాల్లోకి వస్తే బుద్ధి చెప్పండని కోరారు. వచ్చే ఎన్నికల్లో ఒక అవకాశం ఇవ్వండని, మార్కాపురం ప్రత్యేక జిల్లా, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి తన జీవిత ఆశయమని, వచ్చే ఉమ్మడి కూటమి ప్రభుత్వంలో మార్కాపురం ప్రత్యేక జిల్లా చేసి, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తానని అన్నారు.

జయహెూ బీసీలో మాట్లాడుతున్న ఆనందబాబు

టిడిపితోనే బీసీలకు సమన్యాయం

ప్రజాశక్తి - వేమూరు

అమర్తలూరులో జయహెూ బీసీ సభ సోమవారం నిర్వహించారు. సభకు బట్టు మల్లికార్జునరావు అధ్యక్షత వహించారు. సభలో టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడారు. బీసీలకు టిడిపి అధికారంలోకి రాగానే 50ఏళ్లకే పెన్షన్ మంజూరు చేసేందుకు చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మేనిఫెస్టోలో రూపొందించారని అన్నారు. బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా బీసీ కులాల్లో పెళ్లి కానుకగా రూ.లక్ష అందజేసి అండగా ఉంటామని అన్నారు. ఏదైనా ప్రమాదవశాత్తు కుటుంబ యజమాని మృతి చెందితే ఆ కుటుంబానికి ఆసరాగా రూ.10లక్షలు అందించేందుకు మేనిఫెస్టో రూపొందించారని అన్నారు. బీసీ హక్కుల పరిరక్షణకు రక్షణ చట్టాన్ని రూపొందిస్తామని అన్నారు. బీసీ కులాల వారీగా ఆర్థిక భరోసా లభించేందుకు వివిధ రకాల పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తామని పేర్కొన్నారు.

బాబు వస్తే రూ.4 వేలు పింఛన్: గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

మాజీ సిఎం నారా చంద్రబాబు అధికారంలోకి వస్తేనే వృద్ధులందరికీ నాలుగు వేల రూపాయలు పింఛను ఇస్తారని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సోమవారం దర్శి పట్టణంలోని 12 వార్డులో గొట్టిపాటి లక్ష్మి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కొంతమంది వృద్ధులకు పెన్షన్ ఎందుకు రాలేదని ఆరా తీశారు. కరెంట్ బిల్లు ఎక్కువ వస్తున్నందున పెన్షన్ ఆపేశారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేస్తే రూ.4000 పెన్షన్ వస్తుందని తెలిపారు. అదే విధంగా చంద్రబాబు అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని, అభివృద్ధి జరుగుతుందని ఆమె అన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంఎల్ఎగా తనను, ఎంపిగా మాగుంట శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా సాయంత్రం తాళ్లూరు మండలం తూర్పు గంగవరంలో

దర్శి 12వ వార్డులో ఇల్లిల్లూ తిరిగి ఓట్లు అర్థిస్తున్న టిడిపి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంటి గంగమ్మ అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గంగవరం ప్రచారం చేశారు. దర్శి పార్టీ కార్యాలయంలో ముండ్లమూరు మండలం పసుపుగల్లు గ్రామానికి చెందిన వైసిపి అధ్యక్షుడు పశుపుగల్లుకు చెందిన పలువురు బిజ్జం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన సందర్భంగా ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి, గొట్టిపాటి లక్ష్మి, భర్త డాక్టర్ లలిత్ సాగర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమాలలో నూకసాని బాలాజీ, నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, శోభారాణి, తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శులు సేగం కొండారెడ్డి, రమేష్, వల్లభనేని సుబ్బయ్య, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొర్రెపాటి వేణు, వెంకటేశ్వరరెడ్డి, బొడ్డు హనుమారెడ్డి, రామకోటిరెడ్డి, కాశిరెడ్డి పలువురు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెడి శీలం

రాజ్యాంగ పరిరక్షణ

కాంగ్రెస్, వామపక్షాలతోనే సాధ్యం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్, వామపక్షాలతోనే సాధ్యమని బాపట్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జెడీ శీలం పేర్కొన్నారు. సోమవారం నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరులోని కాపు కళ్యాణ మండపంలో సంతనూతలపాడు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడీ శీలం మాట్లాడుతూ దళిత బడుగు బలహీన వర్గాల సంక్షేమం అభివృద్ధిని నిర్దేశిస్తూ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం మార్చాలని అనడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. రాజ్యాంగ పరిరక్షణకు వామపక్షాలు అంబేద్కర్ వాదులు అందరం ఐక్యంగా కృషి చేస్తామని తెలిపారు. రైతులకు మేలు జరగాలంటే వామపక్ష కాంగ్రెస్ ఇండియా వేదికను ఆదరించాలన్నారు. ప్రత్యేక హోదాపై తొలి సంతకం చేయడం ద్వారా పరిశ్రమల వచ్చి యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. గతంలో వామపక్షాల మద్దతుతో దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను ఈ సందర్భంగా గుర్తు చేశారు. వామపక్ష కాంగ్రెస్ పార్టీలు బలపరిచిన బాపట్ల పార్లమెంట్ ఎంపిగా తనను, సంతనూతలపాడు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి, యువకుడు పాలపర్తి విజేష్ రాజ్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ పాలపర్తి డేవిడ్ రాజు, కాంగ్రెస్ యూత్ నేషనల్ కోఆర్డినేటర్ దాసరి రవి, శ్రీపతి ప్రకాశం, దండెల కృష్ణ, ప్రసాదు, నియోజకవర్గ పులిపాటి రాఘవులు, తుమ్మల సుబ్బారావు, స్వర్ణ కృష్ణమూర్తి, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గూడూరి ఎరిక్షన్‌బాబు కుమారుడు అజిత్, కుమార్తె చెల్సియా

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు కుమారుడు గూడూరి అజిత్, కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా అన్నారు. సోమవారం పెద్దదోర్నాలలోని పాత పోస్ట్ ఆఫీస్ బజార్, వెంకట సుబ్బయ్య నగర్, ఇందిరానగర్‌లో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచకాలను ఎండగట్టాలంటే వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. యర్రగొండపాలెం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా గూడూరి ఎరిక్షన్‌బాబు, ఎంపిగా మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, శేషాద్రి, సుబ్బరత్నం, మల్లయ్య, మాబు, బాషా తదితరులు పాల్గొన్నారు.

వెంకటేష్‌ను గెలిపించాలి: కరణం బలరాం

ప్రజాశక్తి-చీరాల

వాడరేవులో కరణం బలరాంకు స్వాగతం పలుకుతున్న గ్రామ నాయకులు

సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కరణం వెంకటేష్‌కు మద్దతునిచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి కోరారు. సోమవారం మండలం లోని వాడరేవు గ్రామంలో ఆ గ్రామ ముఖ్య నాయకుల ఆహ్వానం మేరకు వారి నివాసాలలో కరణం బలరామ కృష్ణమూర్తి వారిని ప్రత్యేకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఆశాది అంకాలరెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రిపిల్లి రమణ, దోకి బ్రహ్మానందరెడ్డి, అక్కల శ్రీనివాస్‌రెడ్డి, ఐఆర్ జి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ మచ్చా జ్యోతి సువార్త, పిక్కి నారాయణరావు, చోడుపిల్లి తాతారావు, ఓసుపల్లి రాజాబాబు, ధోని రాము, మాజీ ఎంపీటీసీ చేపల గాలి, మాజీ ఎంపీటీసీ పిక్కి కాశీరావు, గ్రామ కాపులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కొండయ్యకు డాక్టర్ సజ్జా హేమలత మద్దతు

ప్రజాశక్తి-చీరాల

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సజ్జా హేమలత

చీరాల నియోజకవర్గం టిడిపి టిక్కెట్టు చేనేతలకు ఇవ్వాలని ప్రతిపాదనతో సీటు ఆశించిన మాట వాస్తవమే అని అయితే స్థానం నిర్ణయం మేరకు నియోజవర్గ టిడిపి అభ్యర్థి ఎంఎం కొండయ్యకు తన సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు డాక్టర్ సజ్జా హేమలత అన్నారు. సోమవారం స్థానిక లైఫ్ హాస్పిటల్స్‌లో డాక్టర్ సజ్జా హేమలత, నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య కలిసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి అభ్యర్థి ఎంఎం కొండయ్యకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఆయన విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఇండియా వేదికను గెలిపించుకుందాం

దళిత నేతలు నీలం నాగేంద్ర, జూలియన్ పిలుపు

ప్రజాశక్తి-చీరాల

సమావేశంలో మాట్లాడుతున్న నీలం నాగేద్రం

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు ఇండియా కూటమి ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు, దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్ పిలుపునిచ్చారు. సోమవారం చీరాలలోని కొత్తపేట ప్రైవేట్ గెస్ట్ హౌస్‌లో దళిత మహాసభ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి హాజరై మాట్లాడారు. రాజ్యాంగాన్ని మారుస్తానంటున్న బీజీపీని ఓడించాలన్నారు. మోడీ ప్రధానిగా వచ్చాక, దేశంలో నియంతృత్వం పెరిగిందన్నారు. అంబేద్కర్ తగలబెట్టిన మనుస్మృతిని మళ్లీ తీసుకు రావాలనేది ఆర్ఎస్ఎస్ అజెండా అన్నారు. ఆంధ్రప్రదేశ్లో బిజెపి తెలుగుదేశం పార్టీతో సంసారం, వైసిపితో సహజీవనం చేస్తోందన్నారు. ఈ ఎన్నికల్లో ఆర్ఎస్ఎస్, మోడీ అనుకున్నట్టుగా ఎన్డీఏ కూటమి 400 ఎంపీ స్థానాలను గెలుచుకుంటే, రాజ్యాంగాన్ని మారుస్తారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం మారిపోతే, ఎస్సీ, ఎస్టీ, బీసీల బతుకులు దుర్భరమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. సెక్యులర్ భావాలు కలిగిన ఇండియా వేదిక ఎంపీ అభ్యర్థులకు ఓటు వేయాలని నీలం నాగేంద్ర, మాచవరపు జూలియన్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు గొర్రెముచ్చు రాంబాబు, దిలీప్ కుమార్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరినవారితో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-హనుమంతునిపాడు: హనుమంతునిపాడు మండలం దాసళ్లపల్లి గ్రామంలో ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏడు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చాకిరాల సర్పంచ్ కుందురు వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గీతమ్మ

అశోక్‌రెడ్డిని గెలిపించండి

ఆయన సోదరి గీతమ్మ విన్నపం

ప్రజాశక్తి-రాచర్ల

రాచర్ల మండలం, ఆకవీడు గ్రామంలో గిద్దలూరు టిడిపి కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డిని గెలిపించాలని ఆయన సోదరి గీతమ్మ ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. టీడీపీ, జనసేన, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి, కరపత్రాలను పంపిణీ చేస్తూ అశోక్ అన్నను గెలిపించాలంటూ కోరారు. నాడు తెలుగుదేశం హయాంలో అశోక్‌రెడ్డి గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, సిమెంట్ రోడ్లు, తాగునీటి సమస్యను పరిష్కారం చేశారని, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సహాయం చేశారని గుర్తు చేశారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా స్థానికంగా నివాసం ఉండే వ్యక్తి అని, ప్రతి ఒక్కరూ మే 13న జరిగే ఎన్నికల్లో ముత్తుముల అశోక్‌రెడ్డికి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదరించండి.. అభివృద్ధి చేస్తా: దద్దాల

ప్రజాశక్తి-పామూరు

రాబోయే శాసనసభ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆదరించండి కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపిస్తానని కనిగిరి శాసనసభ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తిరగలదిన్నె గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కర పత్రాలు పంపిణీ చేశారు. ఆయన వెంట రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, కల్లూరి రామి రెడ్డి, గట్ల భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ పిన్నిక వెంకట రమణమ్మ, పిన్నికి రత్తయ్య, శనిగల శ్రీనివాసులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం చేరుకున్న ఈవీఎం మిషన్లు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం: జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో యర్రగొండపాలెం నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాలకు కలిపి 636 ఈవీఎం మిషన్లు వచ్చినట్లు యర్రగొండపాలెం నియోజకవర్గ ఎన్నికల అధికారి డాక్టర్ పి శ్రీలేఖ సోమవారం తెలిపారు. వాటిని యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో రాజకీయ నాయకుల సమక్షంలో భద్రపరిచి సీల్ వేశారు.

వెంకటలక్ష్మమ్మకు నివాళి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

హనుమంతునిపాడు గ్రామంలో కోరమాండల్ ఫెర్టిలైజర్స్ ఎండీ గంటా సుబ్బారెడ్డి మాతృమూర్తి గంటా వెంకట లక్ష్మమ్మ గత వారంలో మృతి చెందారు. ఆమె దశదినకర్మలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని వెంకట లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. హెచ్ఎం పాడు టిడిపి అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, కుందురు తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి గాయం తిరుపతిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, గాయం రామిరెడ్డి, నరసయ్య, తిరుపాల్, శేషయ్య, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, ఎస్సీ సెల్ బుజ్జి, ఆమెకు నివాళులర్పించారు.

ఎన్నికల ప్రచారంలో కోన రఘుపతి

అభివృద్ధిలో ప్రత్యేక స్థానం

ప్రజాశక్తి - బాపట్ల

అభివృద్ధి బాటలో బాపట్లకు రాష్ట్రంలోనే ప్రత్యేక స్థానం కల్పిస్తామని ఎంఎల్ఎ, వైసిపి అభ్యర్థి కోన రఘుపతి అన్నారు. పట్టణంలోని 9వ వార్డులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తనను గెలిపిస్తే అభివృద్ధి పథంలో బాపట్ల చరిత్రను తిరగ రాస్తానని అన్నారు. ఈపాటికే బాపట్ల రూపురేఖలు మార్చేశామని అన్నారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు యర్రయ్య, కోకి రాఘవరెడ్డి, జోగి రాజా పాల్గొన్నారు.

రాజీనామా చేసిన వాలంటీర్లు

వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి - కారంచేడు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలో వివిధ గ్రామాల్లోని వాలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. మండలంలోని దగ్గుబాడు పంచాయతీలోని 22మంది వాలంటీర్లు సర్పంచి రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్వర్యంలో తమ రాజీనామా పత్రాలను కార్యదర్శి జోష్నాకు అందజేశారు. కొడవలివారిపాలెం పంచాయతీలోని ఏడుగురు వాలంటీర్లు రాజీనామా పత్రాలను కార్యదర్శి ప్రకాష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ వాలంటరీ వ్యవస్థపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చంద్రబాబు మరల అధికారం కోసం వాలంటీర్లపై ముసలి కన్నీరు కారుస్తూ మాట్లాడే మాటలు తాము నమ్మబోమని అన్నారు. మరల జగన్మోహన్‌రెడ్డిని సిఎం చేసే వరకు పనిచేస్తామని తెలిపారు.

చెక్కు అందజేస్తున్న ఆర్‌డిఒ రవీందర్

విఆర్ఒ కుటుంబానికి చెక్కు అందజేత

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని జాగార్లమూడి విఆర్ఒ కాలేషా వలి మృతి చెందారు. ఆయన కుటుంబానికి కలెక్టర్ రూ.2లక్షలు ఆర్థిక సహాయం మంజూరు చేశారు. ఆ చెక్కును బాపట్ల ఆర్‌డిఒ జి రవీందర్ విఆర్ఒ కుటుంబానికి సోమవారం అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దారు నాగరాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమయస్ఫూర్తి అవసరం

ప్రజాశక్తి - బాపట్ల

అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని అగ్నిమాపక కేంద్రం అధికారి వై వెంకటేశ్వరరావు సూచించారు. స్థానిక పాత బస్టాండు సెంటరులో అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

రేపల్లె : విపత్తుల స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14నుంచి 20వరకు అగ్నిమాపక వారోత్సవాలను స్థానిక అగ్నిమాపక కార్యాలయంలో ప్రారంభించినట్లు అగ్నిమాపక ఇంఛార్జి అధికారి వై సాంబశివరావు తెలిపారు.

కొండపి : అగ్ని ప్రమాదాలు బారీ నష్టాన్ని మిగిల్చే అవకాశం ఉందని అగ్నిమాప ఇన్‌చార్జి అదికారి సిహెచ్ వెంకటరావు అన్నారు. స్థానిక ఆర్టీసి బస్టాండులో అగ్నిప్రమాదాలపై సోమవారం అవగాహన కల్పించారు.

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వృద్ధులు, వికలాంగులకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ ప్రత్యేక వ్యసులుబాటు కల్పించిందని, దాని పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డిఆర్‌డిఎ పిడి, జిల్లా ఎన్నికల నోడల్ అధికారి వై పిచ్చిరెడ్డి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సెర్ఫ్ సిబ్బంది, యానిమేటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ఎపిఎం గుడిమెళ్ళ శ్రీమన్నారాయణ అధ్యక్షత వహించారు. సదస్సులో పిచ్చిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అన్నిటికంటే ఓటు హక్కు ప్రధానమైనదని అన్నారు. దేశ భవిష్యత్తులో మార్చే విధంగా నాయకులను ఎన్నుకునేందుకు దోహదపడుతుదని అన్నారు. ప్రతి మండలానికి ఒక మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండలంలో పెదపులివరు

మాట్లాడుతున్న పిడి పిచ్చయ్య

జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం తహశీల్దారు కార్యాలయం ఎదుట మానవహారంగా నిలబడి ఓటర్ హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ జిల్లా నోడల్ ఆఫీసర్ పి వెంకట్రావు,సమైక్య అధ్యక్షురాలు జాలాది ధనలక్ష్మి, కార్యదర్శి శ్రీదేవి, సీసీలు హాలోక్, సాంబయ్య, రజిని, అకౌంటెంట్ శిరీష పాల్గొన్నారు.

ఆదరించండి... అభివృద్ధి చేస్తా

ప్రజాశక్తి - బేస్తవారిపేట

మీలో ఒకనిగా ఆదరిస్తే అభివృద్ధి చేస్తానని వైసిపి ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. పట్టణంలోని కంభం రోడ్డులోని కందిపప్పు మిల్లులో సోమవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ఆర్ కుటుంబంతో తనకు 36ఏళ్ల అనుబంధం ఉన్నట్లు చెప్పారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని అన్నారు. గిద్దలూరు నియోజకవర్గానికి రాష్ట్రంలో ప్రత్యేకత ఉందని అన్నారు. ఎంఎల్ఎగా కందుల నాగార్జునను, ఎంపిగా తనను గెలిపించాలని కోరారు. టిడిపిలో వైసిపి కార్యకర్తలు చేరుతున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు నమ్మవద్దని మార్కాపురం వైసిపి అభ్యర్థి అన్నా రాంబాబు అన్నారు. గిద్దలూరు వైసిపి అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ సంక్షేమం,

మాట్లాడుతున్న వైసిపి ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి

అభివృద్ధి వైసిపి రెండు కళ్లవంటివని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి వేగినాటి హొసన్నరెడ్డి, జెడ్‌పిటిసి బండ్లమూడి వెంకటాద్రి, మాజీ ఎంపిపి పి వెంకటరాజు, వైసిపి మండల కన్వీనర్ కొండ రఘునాధరెడ్డి పాల్గొన్నారు.

ఏలూరికి పెరుగుతున్న మద్దతు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

గ్రామాలకు గ్రామాలు తరలి వచ్చి ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావుకు మద్దతు ప్రకటిస్తున్నారు. టిడిపిలో చేరుతున్న వారికి టిడిపి కండువాలు కప్పి ఏలూరి సాదరంగా ఆహ్వానిస్తున్నారు. వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు రోజూ ఏలూరి కార్యాలయానికి వచ్చి మద్దతు ప్రకటిస్తున్నారు. తాత అమరయ్య, గోరంట్ల వెంకట నారాయణ, గోరంట్ల నాగేశ్వరరావు, తాతా శివాజీ, తాతా వెంకటేశ్వరరావు, సూరగాని కొండయ్య, తాతా రాంబాబు, తాతా గంగయ్య, తాత శ్రీనివాసరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, బుద్ధం శ్రీను, గుడిపల్లి శ్రీనివాసరావు, పరస పోతురాజు, గాలి ఏడుకొండలు, ఎడవల్లి సాంబశివరావు చేరారు. కార్యక్రమంలో టిడిపి మార్టూరు మండల అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, కందిమళ్ళ కొండలరావు, తాటి నాగార్జున పాల్గొన్నారు. పూసపాడు నుండి కంకట వెంకటరావు, కంకట వెంకట సుబ్బారావు, రాజుపాలెం నాగు, దేశ పోతురాజు, కంకట కృష్ణారావు, కంచేటి రాఘవరావు, శివరాజు చెన్నయ్య, కంకట లక్ష్మీనారాయణ, కంకట మాధవరావు, నీలకంఠం నాగ శీను, కంకట నవీన్, దేశ రాములు, గుమ్మడి శ్రీను, దేసు శ్రీను, కంకట శ్రీనివాసరావు, వెంకట భాస్కరరావు,

ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరిన కార్యకర్తలు

శివరాజు నాగ శీను చేరారు. వీరివెంట మాజీ సర్పంచ్ బొంతా వెంకట సుబ్బారావు, టిడిపి గ్రామ అధ్యక్షులు మద్దుకూరి బ్రహ్మం, కంకట వెంకట రాంబాబు, గంటా బాబు, రమేష్ పాల్గొన్నారు. చినగంజాం మండలం అంబేద్కర్ నగర్, మసీదుపేట, సోపిరాల నుండి మార్పు సుకుమార్, గేరా ఆశా, సలగల గోపి, మేడికొండ వంశీ, దాసరి దీపక్, మేడికొండ గురవయ్య, షేక్ కరిముల్లా భాషా, షేక్ షఫీ, పఠాన్ ఆయబ్ ఖాన్, క్షత్రి బాలాజీ సింగ్, షేక్ బాజీ, షేక్ సత్తార్ వలి, షేక్ జాకీర్ హుస్సేన్, సయ్యద్ నాయబ్ రసూల్, షేక్ మౌలాలి, షేక్ ఇర్ఫాన్, షేక్ అబ్దుల్ అజీజ్, షేక్ మౌలాలి టిడిపిలో చేరారు.

ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

ప్రజాశక్తి - పర్చూరు

ఎన్నికలు పకడ్బంధీగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారి జి రవీందర్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్లో సోమవారం జరిగిన పోలింగ్, సహాయ పోలింగ్ అధికారుల శిక్షణలో ఆయన మాట్లాడారు. అధికారులకు మాస్టర్ ట్రైనర్స్ ఇస్తున్న శిక్షణను పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన మాక్ పోలింగ్ కేంద్రానికి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు. నియోజకవర్గంలో ఉన్న 295 పోలింగ్ కేంద్రాలకు అవసరమైన ఈవీఎంలు ఈపాటికే స్ట్రాంగ్ రూములకు చేరుకున్నట్లు తెలిపారు. ఒక వేళ పోలింగ్ మధ్యలో ఈవీఎంలు మొరాయించి నట్లైతే ఏం చేయాలో శిక్షణలో

ఎన్నికల శిక్షణ పరిశీలిస్తున్న ఆర్ఒ రవీందర్

అధికారులకు వివరించా మని తెలిపారు. సహాయ రిటర్నింగ్ అధికారులు సిహెచ్ సుబ్బయ్య, సంధ్యశ్రీ, నాగరాజు, మెహర్ బాబు, ఫణీంద్ర, ప్రమీల పాల్గొన్నారు.

ఎన్నికల శిక్షణ పరిశీలిస్తున్న తహశీల్దారు

నిష్పక్షపాతంగా పనిచేయాలి

ప్రజాశక్తి - పొదిలి

ఎన్నికల విధుల్లో సిబ్బంది నిష్పక్ష పాతంగా పనిచేయాలని తహశీల్దారు మహ్మద్‌జియా కోరారు. స్థానిక జూనియర్ కళాశాల్లో పిఒలు, ఎపిఒలు, సిబ్బందిని శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం పనిచేయాలని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖరరెడ్డి, ఎంఇఒ శ్రీనివాసులు, ఆర్ఐ రమేష్‌బాబు, కిలారి సుబ్బారావు పాల్గొన్నారు.

పోలింగు బూతులు పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

పోలింగ్ బూతుల పరిశీలన

ప్రజాశక్తి - బేస్తవారిపేట

స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల్లోని 78, 79, 80నెంబర్ల పోలింగు బూతులను కలెక్టర్, ఎన్నికల అధికారి ఎఎస్ దినేష్‌కుమార్ సోమవారం పరిశీలించారు. అనంతరం పాఠశాల విద్యార్థుల మధ్యాహ్న భోజనం, ఆర్ఒ ప్లాంటును పరిశీలించారు. ఆర్ఒ డి నాగజ్యోతి, తహశీల్దారు బి పద్మావతి, ఎంపిడిఒ టి పార్వతి, ఎస్ఐ బి నరసింహారావు పాల్గొన్నారు.

గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న క్రైం విభాగం ఎస్‌పి

వివాదాలు చేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - బేస్తవారిపేట

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో వివాదాలు, ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని నేరవిభాగం ఒంగోలు ఎస్‌పి శ్రీధర్‌బాబు హెచ్చరించారు. మండలంలోని ఖాజీపురంలో ప్రశాంత ఎన్నికల నిర్వహణపై గ్రామస్తులకు సోమవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కంభం సిఐ జె రామకోటయ్య, ఎస్ఐ బి నరసింహారావు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మిజ్యోతి

కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి - పర్చూరు

కాంగ్రెస్ అభ్యర్థిని నల్లగొర్ల శివ శ్రీలక్ష్మిజ్యోతి ఎన్నికల ప్రచారాన్ని మండలంలోని ఉప్పుటూరు గ్రామంలోని నన్నూరమ్మ తల్లి ఆలయం నుంచి ప్రారంభించారు. నన్నూరమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరం ఉప్పుటూరులో గడప గడపకి తిరిగి కాంగ్రెస్ మేనిఫెస్టో, విధి విధానాలు వివరించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక వ్యవసాయ మార్కెట్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దివారిపాలెంకు చెందిన రావి విజయ్ భాస్కర్ (47) మృతి చెందారు. ఆయన ఓ మహిళతో కలిసి ద్విచక్రవాహనంపై పర్చూరు నుండి పెద్దివారిపాలెం వెళుతుండగా ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ బలంగా ఢీ కొంది.

మాట్లాడుతున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-గిద్దలూరు

సీఎం జగన్ మోహన్ రెడ్డి కోరిక మేరకు తాను ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా, గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కుందురు నాగార్జునరెడ్డి పోటీ చేస్తున్నారని రానున్న ఎన్నికలలో తమను ఆదరించి ప్రజలు గెలిపిస్తే జిల్లాతో పాటు గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. సోమవారం రాత్రి ఒంగోలు హైవే రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన చెవిరెడ్డి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆత్మీయ సమావేశంలో మార్కాపురం శాసనసభ్యులు, గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కెపి నాగార్జున రెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఎంపీపీ కడప లక్ష్మి, మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివపురం సురేంద్ర కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్ది రామకృష్ణ పాల్గొన్నారు.

పిఒ, ఎపిఒలదే కీలకపాత్ర

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రంజిత్‌బాషా

ప్రజాశక్తి - రేపల్లె

ఎన్నికల నిర్వహణలో పిఒ, ఎపిఒ కీలక పాత్రని, పిఓల విధులు అత్యంత ప్రతిష్టాత్మకమని కలెక్టర్, ఎన్నికల అధికారి పి రంజిత్ భాష అన్నారు. పిఓగా విధులు నిర్వహించడం గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఒక్క తప్పు జరగకుండా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ, విధులు, ఈవిఎంలు, వివి ప్యాట్ల పనితీరుపై పిఓలు, ఎపిఒలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. స్థానిక ఎబిఆర్ డిగ్రీ కాలేజీలో పిఓ, ఎపిఓల శిక్షణను సోమవారం నిర్వహించారు. శిక్షణ లో ఆయన మాట్లాడారు. ఎన్నికల నిర్వహణలో పిఓల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. పోలింగ్ రోజున సంబంధిత పోలింగ్ బూతుల్లో పిఒదే పూర్తి అధికరమని చెప్పారు. అందరి విధులపైనా పిఓలకు అవగాహన ఉండా లని సూచించారు. రీ పోలింగ్‌కు ఎక్కడా అవకాశం ఇవ్వ కూడదని, ఎట్టి పరిస్థితిలోనూ తప్పులు, పొరపాట్లు జరగ కూడదని స్పష్టం చేశారు. ఉదయం నుంచే వీలైనంత వరకు వేగంగా పోలింగ్ ప్రక్రియ జరపాలని సూచించారు. పిఓలు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఖచ్చితంగా అమలుచేయాలని చెప్పారు. తమ వ్యక్తిగత అభిప్రాయాలను ఎక్కడా ప్రదర్శిం చకూడదని చెప్పారు. ఎన్నికల నిర్వహణలో ఎటువంటి అనుమానాలు వచ్చినా జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనీస్, నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనీస్‌ను అడిగి అను మానాలు నివృత్తి చేసుకోవాలని అన్నారు. హింసకు తావు లేకుండా, ఎన్నికలు తిరిగి నిర్వహించే అవసరం రాకుండా, పూర్తి స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా ఎన్నికల కమిషన్ పనిచేస్తున్నదని అన్నారు. పోలింగ్ ఏజెంట్లు గా వాలంటీర్లు ఉండకూడదని స్పష్టం చేశారు. ఉదయం 5.30కు మాక్ పోల్ జరుగుతుందని అన్నారు. పిఓలు ఫారం 17సి, పిఓ డైరీ, పిఓ రిపోర్ట్, పిఓ డిక్లరేషన్ తప్పులు లేకుండా, ఖచ్చితమైన వివరాలతో నింపాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డిఓ హేలా షారోన్ పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బంది శిక్షణలో కలెక్టర్ రంజిత్‌బాష

భవనంపై సస్పెన్షన్ ఎత్తివేత

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

భవనం శ్రీనివాసరెడ్డి

మాజీ ఎంపిపి భవనం శ్రీనివాసరెడ్డిపై వైసిపి అధిష్టానం సస్పెన్షన్ ఎత్తి వేసినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఆదేశాలు అందాయి. గతంలో భవనం శ్రీనివాసరెడ్డికి సంతనూతలపాడు నియోజకవర్గ పరిశీలకులుగా బాధ్యతలు అప్పగించారు. తదుపరి పర్చూరు నియోజకవర్గ రాజకీయ పరిణామాల నేపథ్యంలో భవనం శ్రీనివాసరెడ్డిని పార్టీ నుండి సస్పెన్సన్ చేశారు. తిరిగి మరలా సస్పెన్సన్ ఎత్తివేసి పార్టీలోకి తీసుకుంటున్నట్లు ఆ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉత్తర్వులు అందినట్లు తెలిపారు.

శిక్షణలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు

మానవవాదం గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

సుబ్బారావు సంస్మరణ సభ

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

హ్యూమనిస్ట్ ఉద్యమ నేత రావి సుబ్బారావు 18వ వర్ధంతి సంస్మరణ సభ స్థానిక రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్‌లో సెంటర్ అధ్యక్షులు మేడూరి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రావి సుబ్బారావు త్యాగాన్ని, ఉద్యమ నిబద్ధతను అభినందించారు. సెంటర్ స్థల దాతగా ఆయన రాడికల్ హ్యూమనిస్ట్ ఉద్యమానికి పునాది వేశారని అన్నారు. భావ విప్లవోద్యమాన్ని అభివృద్ధి చేయడమే సుబ్బారావుకు ఇచ్చే నివాళి అని వక్తలు అన్నారు. సభలో హ్యూమనిస్ట్ సెంటర్ ప్రధాన కార్యదర్శి కరి హరిబాబు, కరణం రవీంద్ర బాబు, సింహాద్రి యల్లమందారెడ్డి, షేక్ దరియావలి, ఎస్ రామారావు, పెంట్యాల రాజా, అబ్రహాం లింకన్, గాలి సంగీతావు, కాకి రాజశేఖర్, నల్లమోతు రాధాకృష్ణ, ఉస్మాన్ అలి నివాళి అర్పించారు.

ఏపిఆర్‌ఏ విస్తృత సమావేశం

ఎపి హేతువాద సంఘ విస్తృత కార్యవర్గ సమావేశం కరి హరిబాబు అధ్యక్షతన నిర్వహించారు. సంఘ ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి నివేదికను అందజేశారు. వివిధ తీర్మానాలను ఏక గ్రీవంగా ఆమోదించారు. సంఘ వార్షిక మహాసభలు, సంఘ ద్వై వార్షిక మహాసభలు బాపట్లలోని పాత బస్టాండు దగ్గర గల ఎన్‌జిఓ హోమ్ మీటింగ్ హాలులో జూలై 13నుంచి 14వరకు జరపాలని తీర్మానించారు. హేతువాది పత్రిక ప్రత్యేక సంచికను వెలువరించాలని, రేషనలిస్ట్ త్రై మాసిక బులిటన్ ప్రచురించాలని, మహాసభలకు జిల్లా హేతువాద సంఘం ఆతిథ్యం ఇవ్వాలని తీర్మానించారు.

పొగాకు ధర రూ.228

ప్రజాశక్తి - కొండపి

పొగాకు వేలం కేంద్రంలో సోమవారం సరాసరి ధర కిలో రూ.228.29 పలికినట్లు వేలం నిర్వహణాదికారి జి సునీల్‌కుమార్ తెలిపారు. వేలం కేంద్రానికి అయ్యప రాజుపాలెం, నరసరాజుపాలెం, పెదకండ్లగుంట గ్రామాలకు చెందిన రైతులు 950పొగాకు బేళ్లను అమ్మకానికి ఉంచారు. అందులో 776బేళ్లు కొనుగోలు చేయగా మిగిలిన 174బేళ్లు వివిద కారణాలతో తిరస్కరించారు. అత్యధిక ధర కిలో రూ.245, అత్యల్ప దర కిలో రూ.220, సరాసరి ధర కిలో రూ.228.29 పలికిందన్నారు.

ఉచిత ఉపకరణాల కోసం నిర్ధారణ శిబిరం

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

వినికిడి, మానసిక, దృష్టి, శారీరక నాలుగు విభాగాల్లో విద్యార్థులకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ పరీక్షల శిబిరం స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో మార్కాపూరం డివిజన్‌లోని 21మండలాల్లో ప్రత్యేక అవసరాలు గల పిల్లలు హాజరయ్యారు. డిఇఒ డి సుభద్ర శిబిరాన్ని ప్రారంభించారు. ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్స్ తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. దివ్యాంగులకు సేవ చేయడం భగవంతునికి సేవ చేయడం కన్న మిన్నని అన్నారు. వారి సంరక్షణలో తల్లిదండ్రుల పాత్ర మరువలేనిదని కొనియాడారు. దేవానాం మనుష్య రూపేణా అన్నదానికి ప్రత్యక్ష నిదర్శనం అంటూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులను సత్కరించారు. నిపుణులైన వైద్యుల చేత నిర్ధారణ చేసి అవసరమైన ఉపకరణాలను సూచిస్తారని తెలిపారు. సదరు ఉపకరణాలను అలెంకో సంస్థ ద్వారా ఉచితంగా అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సహిత విద్య కోఆర్డినేటర్ ఎం రమేష్, ఎంఇఒలు ఎం రాందాస్ నాయక్, టి శ్రీనివాసులు, హెచ్‌ఎం ఎం చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వై రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల శిబిరం

ఎరువుల డీలర్లకు శిక్షణ

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

ఎరువులు, విత్తనాల, పురుగు మందుల డీలర్లకు కచ్చితంగా లైసెన్స్ ఉండాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఎస్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనం నందు మార్కాపురం సబ్ డివిజన్ పరిధిలోని ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల డీలర్లకు సోమవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు, విత్తనాల, పురుగు మందుల డీలర్లకు లైసెన్స్ ఉండాలని తెలిపారు. గుర్తింపు పొందిన విత్తన తయారీ సంస్థల నుంచి మాత్రమే డీలర్లు విత్తనాలు తెప్పించి రైతులకు విక్రయించాలని సూచించారు. రైతులకు అమ్మిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులకు సంబంధించిన బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎడిఎ రమాదేవి, టెక్నికల్ ఎఓలు శ్రీనివాస నాయక్, రమేష్, మార్కాపురం, తర్లుపాడు ఎఓలు దేవిరెడ్డి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

స్వామి సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - పొదిలి

మర్రిపూడి మండలం రావెళ్లవారిపాలెం సర్పంచి బొట్లగుంట రాంబాబు ఆధ్వర్యంలో పలువురు ఎంఎల్‌ఎ స్వామి సమక్షంలో సోమవారం టిడిపిలో చేరారు. వార్డు సభ్యులు బొట్లగుంట లక్ష్మి, గొర్రపాటి మాలకొండయ్య, పాలెపు శ్రీను, పాలెపు తిరుపాలు, బొట్లగుంట రమేష్, బొట్లగుంట సుధాకర్, పులగం బ్రహ్మయ్య, పులగం రాంబ్రహ్మయ్య, పూరిమెట్ల మాలకొండయ్య, బత్తుల ఏడుకొండలు, బత్తుల నరేష్ తదితరలు దామచర్ల పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వీరనారాయణ, నరసారెడ్డి, యర్రమోతు శ్రీనివాసులు, నరసింహారావు, హనుమారెడ్డి, లెక్కల భాస్కర్, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

పొదిలి : మండలంలోని ఈగలపాడుకు చెందిన 20కుటుంబాలు టిడిపి నాయకులు కందుల విగ్నేష్, మాగుంట శ్రీనివాసులురెడ్డి సన్నిహితులు బెజవాడ సురేష్‌రెడ్డి, ఏరువ రాంభూపాల్‌రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. సర్పంచి వెనసపూస సుబ్బులు ఆధ్వర్యంలో నుగ్గు చిన వెంకటేశ్వర్లు, నుగ్గు పెద వెంకటేశ్వర్లు, నుగ్గు ఆంజనేయులు, నుగ్గు సంగమయ్య, నుగ్గు ఎర్రయ్య, గుండు ఆంజనేయులు, నుగ్గు వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి గుండు ఆంజనేయులు, కొమ్మి రమేష్, నులక ఏడుకొండలు టిడిపిలో చేరారు.

స్వామి సమక్షంలో టిడిపిలో చేరిన రావెళపాలెం సర్పంచి

చలివేంద్రం ప్రారంభిస్తున్న ఆర్‌డిఒ హేలాషారోన్

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - రేపల్లె

వేసవిలో ప్రజల దాహార్తి తీచ్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆర్‌డిఒ హేలా షారోన్ అన్నారు. తన కార్యాలయం ఆవరణంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతున్న తరుణంలో చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవి కాలం పూర్తిస్థాయిలో ఉందని, భానుడి తాపానికి వాతావరణం 45డిగ్రీల ఉష్ణోగ్రతను తలపిస్తుందని అన్నారు. వేసవిలో శరీరంలోని నీరు చెమట రూపంలో ఎప్పటికప్పుడు వెళ్లి పోతుందని, ప్రతి ఒక్కరూ రోజుకు మూడు నుంచి 4లీటర్ల నీటిని తాగాలని సూచించారు.

లతీఫ్‌కు టిడిపి నేతల పరామర్శ

ప్రజాశక్తి - పొదిలి

పట్టణంలోని టైలర్స్ కాలనీలో వైసిపి కార్యకర్తల దాడిలో గాయపడ్డ టిడిపి నాయకులు షేక్ లతీఫ్‌ను మాజీ ఎంఎల్‌ఎ కందుల నారాయణరెడ్డి తనయుడు తెలుగు యువత నాయకులు కందుల విగ్నేష్, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రతినిధు ఏరువ రాంభూపాల్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. అండగా ఉంటామని బరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుర్దూష్, కాటూరి శ్రీను, వీరిశెట్టి సురేష్, జ్యోతి మల్లిఖార్జున పాల్గొన్నారు.

లతీఫ్‌ను పరామర్శిస్తున్న టిడిపి నాయకులు

ఒక రోజు ఆలస్యంగా నీటి సరఫరా

నగర కమిషనర్ జస్వంతరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలో రెండో ఫిల్టర్ బెడ్ పరిసరాలలో విద్యుత్తు శాఖ అధికారులు గత రెండు రోజులుగా అంతర్గత నిర్వహణ చేపట్టినందున ఫిల్టర్ బెడ్ల వద్ద విద్యుత్తు సమస్య ఉత్పన్నం అయ్యిందని, పర్యవసానంగా నీటిని శుద్ధి చేయడంలో ఆలస్యమైందని, అందువల్ల నగరంలో ఒక రోజు ఆలస్యంగా తాగునీటి సరఫరా జరపనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస్వంతరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రావాల్సిన వారికి మంగళవారం, మంగళవారం రావాల్సిన వారికి బుధవారం సరఫరా చేస్తామని తెలిపారు. ఇప్పటివరకు రాత్రి 12 గంటల వరకు మాత్రమే నీటి సరఫరా ఉండేదని, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా 24 గంటలు నీటిని సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. పైప్‌లైన్లు లేని శివారు కాలనీలకు 35 మంచినీటి ట్యాంకర్లతో ప్రతిరోజు సుమారు 300 ట్రిప్పుల వరకు సరఫరా చేస్తున్నామని చెప్పారు. ప్రజలు ఈ జాప్యాన్ని గమనించి నగరపాలక సంస్థ అధికారులకు సహకరించాలని కోరారు. నీటి సరఫరాలో ప్రజలకు ఏమైనా ఇబ్బంది ఉంటే ట్యాప్ ఇన్స్‌పెక్టర్ కె.నరసింహారావు సెల్ 9849466213న సంప్రదించాలని కోరారు.

దామచర్లతో దమ్మాలపాటి రమేష్ భేటీ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దమ్మాలపాటి రమేష్ సోమవారం ఒంగోలు మాజీ ఎమ్మెల్యే, టిడిపి కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్‌తో భేటీ అయ్యారు. స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి వ్యవహారంమీద గత కొంతకాలంగా అసంతృప్తిగా ఉన్న దమ్మాలపాటి రమేష్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. 1994 నుంచి ఆయన ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉన్నారు. వైసిపిలో తగిన గుర్తింపు లేకపోవడంతో పార్టీ కార్యక్రమాలకు రమేష్ దూరంగా ఉంటున్నట్లు సమాచారం. వైసిపికి రాజీనామా చేసి త్వరలోనే ఈయన తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు కలిసి పార్టీలో చేరతారని తెలిసింది. సోమవారం జనార్దన్‌ను కలిసిన వారిలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ ఛైర్మన్ ఆంధ్రప్రదేశ్ సోమిశెట్టి సుబ్బారావు గుప్తా, రాష్ట్ర కాపు నాయకుడు చెన్నంశెట్టి రాంబాబు, రాష్ట్ర ఆర్యవైశ్య నాయకుడు పువ్వాడ సుబ్బయ్య, మైనార్టీ నాయకుడు షేక్ శ్రీనివాసరావు ఉన్నారు.

దామచర్లతో దమ్మాలపాటి రమేష్

సిఎం జగన్‌కు బాలినేని కుటుంబం పరామర్శ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

'మేమంతా సిద్ధం' బస్సుయాత్ర కార్యక్రమంలో రాయి దాడిలో గాయపడిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కుటుంబంతో సహా సోమవారం కృష్ణాజిల్లాలో కలిసి పరామర్శించారు. ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కంటి వద్ద గాయంపై ఆరాతీశారు. బాలినేని వెంట ఆయన సతీమణి శచీదేవి, కొడుకు ప్రణీత్‌రెడ్డి, కోడలు శ్రీ కావ్య ఉన్నారు. వీరితో పాటు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కూడా జగన్‌ను పరామర్శించారు.

జగన్‌ను పరామర్శిస్తున్న బాలినేని

100 కుటుంబాలు టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలోని పాకల గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి సోమవారం రాత్రి చేరికలు జరిగాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు గోళ్ళమూడి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. వీరికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దామచర్ల సత్య పార్టీ కండువా కప్పి.. ఆహ్వానించారు. కార్యక్రమంలో కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు నూకసాని బాలాజీ పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో స్వామి, సత్య

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి: బిఎన్

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

తెలుగుదేశంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బిఎన్.విజయకుమార్ పేర్కొన్నారు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం రాత్రి కొత్తకోటలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ నినాదంతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గుమ్మడి సాయిబాబా, కాకర్ల లక్ష్మీవరప్రసాదు, తేళ్ళ మనోజ్, కిరణ్, వీరభద్రారావు, కోనూరి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ రాజు పాల్గొన్నారు.

ప్రచారంలో బిఎన్.విజయ్‌కుమార్

36 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

స్థానిక 15వ డివిజన్ అన్నవరప్పాడు, రాంనగర్ సచివాలయాల పరిధిలో 36 మంది వాలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. డివిజన్ కార్పొరేటర్ చింతపల్లి గోపి ఆధ్వర్యంలో ఆమా సచివాలయాల అడ్మిన్‌లకు రాజీనామా పత్రాలను అందజేశారు.

టిడిపికి పొత్తు కలిసి వచ్చేనా.?

- బిజెపి కారణంగా ముస్లిం ఓట్లు దూరమయ్యే అవకాశం..
- మార్కాపురంలో జనసేన ఓట్లు బదిలీ అయ్యే అవకాశాలూ తక్కువే..



ప్రజాశక్తి-మార్కాపురం

బిజెపి, జనసేన పార్టీల పొత్తు మార్కాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి కలిసి వస్తుందా, లేదా అనేది ప్రశ్నార్థకమే.! నియోజకవర్గంలో ఇప్పుడంతా ఇదే చర్చ సాగుతోంది. బిజెపితో దోస్తీ... ముస్లిం ఓట్లకు గండి పడుతోందని ప్రచారం జరుగుతోంది. జనసేన పార్టీ నుంచి కూడా ఆశించిన స్థాయిలో ఓట్లు టిడిపి పొందే అవకాశం లేదనే వాదన వినిపిస్తోంది.

మార్కాపురం నియోజకవర్గంలో వైసిపి, టిడిపిల మధ్య పోటీ నెలకొంది. టిడిపితో పొత్తులో కొనసాగుతున్న బిజెపికి పెద్దగా ఓటు బ్యాంకు లేదు. జనసేన పార్టీకి కొంత ఓటు బ్యాంక్ ఉన్నా.. టిడిపి పొత్తుతో కొందరు దూరమయ్యారు. ఆ విధంగా దూరమైన వారు వైసిపి పంచన చేరారు. ఇక్కడ పొత్తుతో టిడిపి పరిస్థితి ఇబ్బందికరంగానే ఉందని చెప్పొచ్చు. ఎక్కడైనా ఒక పార్టీతో మరొక పార్టీతో పొత్తు పెట్టుకుంటే లాభపడాలి. ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా పరిస్థితి ఉంది.

మార్కాపురం నియోజకవర్గంలో బిజెపి ఓటు బ్యాంకు అత్యల్పమే అని చెప్పాలి. వందల్లో మాత్రమే ఓటు బ్యాంకు ఉంది. ఇక్కడ నుంచి వైసిపి అభ్యర్థిగా ఆర్యవైశ్య సామాజికవర్గానికి చెందిన అన్నా వెంకటరాంబాబు పోటీలో నిలవడంతో కొందరు బిజెపి నేతలు వైసిపి అభ్యర్థి రాంబాబు వెంట నడుస్తున్నారు. కొందరు బిజెపి నేతలు బయటకు రాకపోయినా వైసిపికి ఓట్లు వేసే అవకాశం ఉందని చర్చ సాగుతోంది.

టిడిపి పొత్తుతో జనసేనకు అనుకూలంగా ఉన్న కొందరు వైసిపికి అనుకూలంగా మారారు. జనసేనకు చెందిన కొందరు కీలకమైన వ్యక్తులు అన్నా వెంకటరాంబు వెంట సాగుతున్నారు. ఈ కారణంగా ఇక్కడ టిడిపికి పొత్తు కలిసి వచ్చేలా కనిపించడం లేదు.

ఎన్‌డిఎ కూటమిలో టిడిపి చేరిన దగ్గర నుంచి నానాటికీ ముస్లిములు టిడిపికి దూరమవుతున్నారు. ఇటీవల ముగిసిన రంజాన్ మాసంలో మసీదుల్లో సైతం ఎన్‌డిఎ కూటమిని ఓడించాలని ముస్లిం సామాజికవర్గం తీర్మానించుకున్నట్లు తెలిసింది. నియోజకవర్గ వ్యాప్తంగా ముస్లిం ఓటు బ్యాంకు 22 వేలకు పైగా ఉంది. బిజెపితో పొత్తు వల్ల టిడిపికి ఇక్కడంతా నష్టమే జరుగుతోందని తెలుగు తమ్ముళ్లలో చర్చ సాగుతోంది. ఇక్కడ పొత్తు లేకపోతే టిడిపికి బలం పెరిగి ఉండేదని, పొత్తు కారణంగా టిడిపికి అనుకూలంగా ఉన్న ఓట్లు కూడా పోయే ప్రమాదం ఏర్పడిందనే చర్చ నడుస్తోంది. టిడిపి దీన్ని ఎలా అధిగమిస్తుందో చూడాలి మరి.!

వైసిపికి ఓటేసి ప్రజలు నష్టపోయారు..

- టిడిపితోనే అభివృద్ధి
- చీరాల అభ్యర్థి ఎంఎం కొండయ్య

ప్రజాశక్తి-చీరాల

వైసిపికి ఒక్కసారి ఓటు వేసి.. ప్రజలు అన్ని విధాలుగా తీవ్రంగా నష్టపోయారని, మరోసారి ఆ పొరపాటు చేయవద్దని టిడిపి చీరాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. పట్టణంలోని 28, 29, 30 వార్డుల్లో నాయకులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చేస్తామని, అందుకు ప్రజలు అందరూ మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. టీడీపీ అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేద, మధ్యతరగతి జీవితాల్లో వెలుగులు నింపుతాయని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లకు నెలకు పదివేల రూపాయలు వేతనం ఇస్తుందన్నారు. టిడిపి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు, ఇన్‌ఛార్జులకు తెలియజేశారు. ముందుగా ఆ ప్రాంత నాయకులు కొండయ్యకు పూలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు, యువ నాయకులు గౌరి అమర్నాథ్ పాల్గొన్నారు.


ఎంఎం.కొండయ్యను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

వేటపాలెం: తనకు ఓటు వేసి.. గెలిపించాలని టిడిపి అభ్యర్థి ఎంఎం కొండయ్య కోరారు సోమవారం ఆయన వేటపాలెం మండలంలోని దేశాయిపేట పంచాయతీ రాధాకృష్ణపురంలో ఉన్న మల్లెల అంజమ్మ ఇంటి వద్ద నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు. ముందుగా ఆయన వేటపాలెం పట్టణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వివిధ దేవాలయాల్లో, చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు సజ్జా హేమలత, రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు, చీరాల నియోజకవర్గ పరిశీలకులు ముప్పవరపు వీరయ్య చౌదరి, నాసిక వీరభద్రయ్య, బిజెపి నాయకులు నాగేశ్వరరావు, జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, కారంపూడి పద్మిని, సిద్ది హర్ష పాల్గొన్నారు.

బైక్‌పై ప్రచారం చేస్తున్న సురేష్, నాగార్జున

వైసిపి అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి-మద్దిపాడు

మంత్రి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగు నాగార్జున, ఎంపీ, బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ సోమవారం మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెల్లంపల్లి గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువత బైక్ ర్యాలీ నిర్వహించారు. నందిగం సురేష్ బైక్ నడపగా మేరుగు నాగార్జున వెనుక కూర్చొని జెండా చేతపట్టి యువతను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

వైసిపితోనే ప్రజలందరికీ సమన్యాయం

దర్శి అభ్యర్థి బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తేనే ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని వైసిపి దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తన నివాసంలో మండలంలోని శేషమావారిపాలెం గ్రామానికి చెందిన మచ్చు యలమంద, మచ్చు ఏడుకొండలు ఆధ్వర్యంలో పలువురికి వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దొనకొండ గ్రామానికి చెందిన షేక్ హబీబుల్లా, హరీబుల్లా, అబ్బుల్లా తదితరులు వైసీపీలో చేరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ కుమిత అంజిరెడ్డి, దొనకొండ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కాగల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కురిచేడులో సుడిగాలి పర్యటన

దర్శి అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి కురిచేడు మండలంలో సోమవారం సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా ఎన్.ఎస్.పి. అగ్రహారం, పెద్దవరం, బయ్యవరం, బోధనంపాడు, దేకనకొండ, మర్లపాలెం గ్రామాలలో పర్యటించారు. ఈ నెల 18న తాను నామినేషన్ దాఖలు చేస్తున్నానని, కార్యక్రమానికి అందరూ వచ్చి.. జయప్రదం చేయాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి తనకు, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నందిని, మండల యం.పి.పి. బెల్లం కోటేశ్వరమ్మ, జడ్.పి.టి.సి. నుసుం వెంకట నాగిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, మాజీ యం.పి.పి. వీరగంధం కోటయ్య, మండల వైకాపా కన్వీనర్ యన్నాబత్తుల సుబ్బయ్య, యన్.ఎస్.పి. అగ్రహారం మాజీ సర్పంచ్ కేశనపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి